జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 | సంచిక :235 | పేజీలు 8 | వెల : 5 | ఆదివారం 11 మే 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు విజ్ఞప్తి...

**ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...**

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

**తారీఫ్**

| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజీ |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# పాకిస్తాన్ మారో దొంగ దెబ్బ

2లో..

- ఉగ్రదాడి ఇక యుద్ధ చర్యే
- అందుకు దీటుగా బదులిచ్చేందుకు సిద్ధం
- పాక్‌ను హెచ్చరించిన భారత ప్రభుత్వం
- పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధానికి ఆమోదం
- ప్రధాని సమక్షంలో త్రివిధ దళాల సమావేశంలో నిర్ణయం
- గత రెండు రోజుల పరిణామాలపై సుదీర్ఘంగా చర్చ
- ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసిన ఆర్మీ
- సంధి ప్రేలాపనలను నమ్మొద్దంటున్న నిపుణులు

**పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించాలని, అంతే తీవ్ర స్థాయిలో బదులివ్వాలని ప్రధాని దిశానిర్దేశం**

## కాశ్మీర్ ప్రజలకు అండగాఉంటాం

మృతుల కుటుంబాలకు పదిలక్షల పరిహారం కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడి



2లో..



2లో..

## జనావాసాలతపై దాడులతో రెచ్చగొడుతున్న పాక్

- ఢిల్లీ లక్ష్యంగా పాక్ క్షిపణి ప్రయోగం
- హతాఫ్-2 మిస్సైల్‌ను అడ్డుకున్న భారత్
- హర్యానాలోని సిర్సా వద్ద కూల్చివేత
- శ్రీనగర్ ఎయిర్‌పోర్టుపైనా దాడికి యత్నం

## తెలియదు.. గుర్తులేదు.. చెప్పలేను!..

**సీఐడీ అధికారులకు సజ్జల దాటవేత సమాధానాలు**

తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడికి సంబంధించి తనకు ముందస్తు సమాచారం లేదని, టీవీల్లో చూసే తెలుసుకున్నానని రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు, వైకాపా ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మరోసారి సీఐడీ విచారణలో పాతపాటే పాడారు.



2లో..

## జాతీయరక్షణ నిధికి ఒక నెల జీతం విరాళం



స్పీకర్ అయ్యన్నపాత్రు దుప్రకటన

2లో..

## కాల్పుల విరమణ ప్రకటన శుభపరిణామం: సీఎం చంద్రబాబు

**భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ప్రకటన శుభపరిణామమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.**

**అమరావతి:** భారత్– పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ప్రకటన శుభపరిణామమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉద్రిక్తతల సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారి విషయంలో సంతాపం వ్యక్తం చేశారు. దేశ భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా మద్దతు తెలపాలని.. దేశమే ముందు అనేది అందరి నినాదం కావాలని పిలుపునిచ్చారు. దేశానికి కష్టమొస్తే సంఘటితంగా ఉండాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు. "ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య ఉగ్రవాదం. దేశ రక్షణ కోసం జరిగిన వీరోచిత పోరాటంలో అగ్నివీర్ మురళీనాయక్ వీరమరణం పొందటం బాధాకరం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూ.. ఎవరు మనపైకి వచ్చినా ఉపేక్షించేది లేదు. ప్రజాస్వామ్యంలో అభిప్రాయభేదాలు ఉన్నా.. దేశ సమగ్రత విషయంలో అందరం ఏకతాటిపైకి రావడం గొప్ప విశేషం. మత విద్వేషాలు లేని రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్" అని చంద్రబాబు అన్నారు.



## అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?

**న్యూఢిల్లీ:** పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇస్లాం పేరుతో
పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఒవైసీ పాల్గొన్నారు.భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లింలు ఉంటున్నారని.. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఓవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్థాన్.. ఆఫ్ఘనిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోందని, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు ముస్లింలు కాదా? ఆయన ప్రశ్నించారు. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తోందని, పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదన్నారు. భారత్‌లోని హిందువులు, ముస్లింల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోందని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు.ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తోందని, పహల్గామ్‌లో అతికిరాతకంగా అమాయక ప్రజలను హతమార్చిందని విమర్శించారు. అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారని, పాక్ భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. దేవుడి దయ వల్లే మనమందరం భారత్‌లో జన్మించామని, పవిత్ర మాసంలో చిన్నపిల్లలు, అమాయకులను చంపే పాక్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు. మాయకులను, చిన్నపిల్లలను చంపాలని ఇస్లాం చెప్పలేదని, ఇస్లాం పేరుతో పాక్ అసత్య ప్రచారం చేస్తోందని మండి పడ్డారు. పాక్ దాడులపై భారత్ వెనక్కి తగ్గేది లేదని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు అర్పిస్తారని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ మనదేశంలోని సామాన్యులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతోందని, దానికి తగిన మూల్యం చెల్లిచుకుంటుందని ఒవైసీ అన్నారు. భారత జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. చచ్చే వరకు భారత భూమి కోసమే బ్రతకాలని ఎమోషనల్ అయ్యారు. ఈభూమ్మీద పుట్టడం మన అదృష్టమని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ జనాలను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతుందని, దానికి తగిన మూల్యం్ణ
చెల్లించుకుంటుందని ఎంపీ అన్నారు. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ ఏమాత్రం వెనక్కి తగ్గదు. ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తుంది. అమాయకులను, చిన్న పిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు. అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి' అని ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ అన్నారు.

## పాక్ అరాచకాలకు గట్టిగా సమాధానం చెబుతున్న మోడీ


హైదరాబాద్: పాకిస్తాన్ చేసిన అరాచకాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టిగా సమాధానం చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పిందని అన్నారు. భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టు-బెట్టారని చెప్పారు. పాకిస్తాన్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా భారత సైన్యం వీరోచితంగా పోరాటం చేస్తోందని అన్నారు. భారతదేశం మీద జరిగిన ఉగ్రవాదుల దాడికి గానూ పాకిస్తాన్ క్షమాపణ చెప్పాల్సింది పోయి.. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో, పౌర నివాసాలపై, సైనికులకు సంబంధించిన కేంద్రాలపై దాడులు చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల నిర్మూలన లక్ష్యంగా పోరాటం చేస్తున్న భారత సైనికులకు ఆత్మస్థయిర్యం, శక్తి, విజయం కలగాలని శనివారం బషీర్‌బాగ్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భారతదేశానికి మద్దతుగా భక్తులు నినాదలు చేశారు. జై శ్రీ రామ్.. జై రామ్ లక్ష్మణ్ జానకి.. జై బోలో హనుమాన్‌కి.. జై భవానీ.. జై శివాజీ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. దేశ భద్రత కోసం పోరాడుతున్న యోధుల రక్షణకు అమ్మవారి ఆశీర్వాదం కలగాలని కిషన్‌రెడ్డి మొక్కుకున్నారు. ఈ
సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పహల్గామ్‌లో అమాయకులైన 26 మంది భారత పౌరులను పాకిస్తాన్ ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా కాల్చిచంపారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయాలని పాకిస్తాన్ కుయుక్తులు పన్నుతోందని ధ్వజమెత్తారు. మన దేశ సమగ్రత, సమైక్యతను దెబ్బతీయాలని, దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని పాకిస్తాన్ చాలా ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. గతంలో భారత సైనికులు, పౌరులను కిరాతకంగా పాకిస్తాన్ ఉగ్రవాదులు హత్యచేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో కూడా లుంబినీ పార్కు, కోఠిలోని గోకుల్ చాట్, దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయ పరిసరాల్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడులు జరిపి చాలామందిని పొట్టనబెట్టు-కున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశ అమాయకులైన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులు జరుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మన దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా అందరూ ఏకమై ముక్తకంఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండిస్తున్నారని చెప్పారు. భారత సైనికులకు అండగా నిలబడ్డారని తెలిపారు. దేశ భద్రత కోసం పోరాటం చేస్తున్న భారత సైనికులకు మద్దతుగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతి గ్రామం, మండలం, జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక ర్యాలీలు నిర్వహించాలని తెలుగు రాష్ట్రాల ప్రజలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత సైనికులకు మరింత ఆత్మ్థసైర్యం కల్పించేలా ప్రజలు సంఘీభావాన్ని తెలియజేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు



హైదరాబాద్: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మూడు రోజుల పాటు- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే రెండు లేదా మూడు డిగ్రీలు తక్కువ ఉండే అవకాశం ఉందని వెల్లడించింది. పలు జిల్లాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో పాటు- గంటకు 30 కి.మీ. నుంచి 40 కి.మీ.ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు(శ) పడతాయని సూచించింది. రానున్న రెండు రోజులు కూడా గంటకు 40 కి.మీ. నుంచి 50 కి.మీ.ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని హెచ్చరించింది.

# ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్



ములుగు: ఆపరేషన్ కగార్‌పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడింది. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు కేంద్రం తాత్కాలిక బ్రేక్ వేసింది. భారత్ - పాకిస్థాన్ వార్ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం పడింది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రిప్పిస్తోంది. కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్‌పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కేంద్ర బలగాలు హుటాహుటిన వెనుతిరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని వెంకటాపురం, ఆలూబాక, వీరభద్రవరం పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ ఇచ్చారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆదివారం ఉదయంలోగా భారత్- పాక్ బార్డర్‌కు బలగాలు వెళ్లనున్నాయి. కాగా.. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ దూకుడుగా సాగుతోంది. ఆపరేషన్ కగార్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భారీగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. గత కొద్దిరోజులుగా ఆపరేషన్ కర్రెగుట్టలు
పేరుతో మావోయిస్టులను ఏరివేసేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలపై సెర్చ్ కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు అగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్ కర్రెగుట్టల్లో పెద్ద ఎత్తున కూబింగ్ కొనసాగిస్తున్నారు. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టల చుట్టూ దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఉన్నాయి.
అలాగే కర్రెగుట్టల్లో బంకర్లను ఏర్పాటు- చేసుకుని మావోయిస్టులు ఉన్నట్లు- గుర్తించిన భద్రతా బలగాలు కర్రెగుట్టలను జల్లడపడుతున్నాయి. గత కొద్దిరోజులుగా జరుగుతున్న కూంబింగ్‌లో పలువురు మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్లు జరిగాయి. చాలా మంది మావోయిస్టులు మరణించారు కూడా. అలాగే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి నలుగురు గ్రౌహౌండ్స్ కానిస్టేబుళు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల కోసం మరింతగా కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో సీఆర్పీఎఫ్ బలగాను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. దీంతో బార్డర్‌కు వెళ్లేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలను వీడుతున్నారు.

# పాకిస్తాన్ మారో దొంగ దెబ్బ

న్యూఢిల్లీ: పాకిస్తాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ రెచ్చిపోతే అంతకు మించి ప్రతిదాడితో విరుచుకుపడాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన త్రివిధ దళాధిపతులతో జరిపిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించాలని, అంతే తీవ్ర స్థాయిలో బదులివ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని తెలిసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ ఈ కీలక సమావేశంలో పాల్గొన్నారు. భారత్‌లో 26 లొకేషన్లపై పాక్ డ్రోన్ దాడులకు ప్రతిగా శనివారం తెల్లవారు జామున నాలుగు పాక్ ఎయిర్‌బేస్‌లపై భారత్ దాడులు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ ఈ సమావేశం నిర్వహించారు. దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రయోజనాలను దెబ్బతీసేలా భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలకు పాల్పడినా దానిని యుద్ధ చర్యగా పరిగణించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇకపై ఉగ్రవాద చర్యలను కేవలం అంతర్గతా భద్రతా చర్యలుగానే పరిగణించలేమని, ప్రతిస్పందన అత్యంత భీకరంగా ఉంటుందనే ప్రత్యక్ష హెచ్చరిక సందేశాన్ని భారత్ ఇచ్చినట్లయింది. భారత్-పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ కీలక పరిణామం చోటు-చేసుకుంది. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. విమానాశ్రయాలు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాయాది ఈ చర్యలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే గత రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ చేసిన డ్రోన్ల దాడులను భారత ఆర్మీ సమర్థంగా ఎదుర్కొంది. ఆ దాడులకు ప్రతిస్పందనగా భారత ఆర్మీ ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లపై ఎటాక్ చేసి ధ్వంసం చేసింది. దానికి సంబంధించిన వీడియోను ఇండియన్ ఆర్మీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. భారత సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ల నుంచి గతంలో భారత పౌరులు, భద్రతా దళాలపై దాడులకు ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడి నుంచి దాడులు కూడా చేశారు. భారత సైన్యం సత్వరమే స్పందించి ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. ఇప్పుడు లాంచ్‌ప్యాడ్‌ను ధ్వంసం చేయడంతో వారి మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలకు భారీ దెబ్బ తగిలిందని పోస్టులో భారత ఆర్మీ తెలిపింది.ఇకపోతే పాకిస్థాన్ కావాలనే భారత్‌ను రెచ్చగొడుతోందని, యుద్ధానికి పురిగొల్పుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ద్వైపాక్షిక చర్చలు, వెనక్కి తగ్గుతామని ప్రకటించినా ఆ దేశాన్ని అంత
సులువుగా నమ్మకూడదని అంటున్నారు. గతానుభవాలే ఇందుకు నిదర్శనమిన చెబుతున్నారు. భారత్‌తో పూర్తిస్థాయి యుద్ధానికి కాలు దువ్వితే పాక్ ఆక్రమిత కశ్మీర్, బలోచిస్థాన్ వంటివి కోల్పోవాల్సి వస్తుందని బయం కూడా పాక్‌లో ఉందంటున్నారు. పహల్గాంలో పర్యాటకానికి వచ్చిన వారిని మతం అడిగి మరీ పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డాక దానికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. భారత్ కేవలం పాక్ ఉగ్రస్థావరాల మీదే దాడికి పాల్పడింది. మిలటరీ, పౌరుల జోలికి పోలేదు. భారత్ తనంతట తానుగా యుద్ధాన్ని కోరుకోవడం లేదనడానికి ఇదే నిదర్శనం. పాక్ పరిస్థితి వేరు. ఆర్థికంగా అంతంత మాత్రంగానే ఉన్నా.. భారత్‌ను చూసి ఓర్వలేక కావాలనే కయ్యానికి కాలు దువ్వుతోంది. అక్కడి ప్రజలను, దేశ ఆర్థిక పరిస్థితి గురించి పట్టించుకునే పరిస్థితిలో ఆ దేశం లేదు. అక్కడి మిలటరీదే పైచేయి. ఉగ్రవాదుల్ని ముందు పెట్టి మిలటరీ వెనుకుండి నడిపిస్తోందని వీరు అభిప్రాయపడ్డారు. భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని పాక్ విదేశాంగ శాఖ మంత్రి చేస్తున్న వ్యాఖ్యలను నమ్మరాదనికూడా వీరు హెచ్చరిస్తున్నారు. ఇలా చెబుతూనే మరోవైపు తమ సైన్యాన్ని సరిహద్దులవైపు నడిపిస్తోంది. మన దృష్టి మరల్చేందుకు పాక్ ఇలాంటి కుయుక్తులను పన్నుతుందని, పాక్ ఎప్పుడు ఏ మూల నుంచైనా దాడి చేసే అవకాశం ఉందని గుర్తుంచాలని అన్నారు. పాక్ ఓ వైపు డ్రోన్లను ప్రయోగిస్తోంది. స్కూళ్లు, ప్రార్థనా మందిరాలు, ఆస్పత్రుల మీద దాడులు చేస్తోంది. మనం పాక్ పౌరుల జోలికి పోకపోయినా.. దాయాది దేశం మాత్రం ఉన్మాదంతో ఈ తరహా దాడులకు పాల్పడుతోంది. తమ ఆర్మీ బలమైనదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఒకవేళ ప్రస్తుత ఉద్రిక్తత పరిస్థితులను నిజంగా తగ్గించుకోవాలని ఆ దేశం అనుకుంటే పాకిస్థానే వెనక్కి తగ్గాలి కదా అని అన్నారు. ఉగ్రవాదులను రెచ్చగొట్టి భారత్‌పై ఉసిగొల్పుతున్న పాకిస్థానే ఈ విషయంలో వెనక్కి తగ్గక పోవడం వెనక ఆర్మీ ప్రోద్బలం ఉందన్నారు. గతంలో భారత్‌తో పెట్టుకుని తూర్పు పాకిస్థాన్ గా ఉన్న బంగ్లాదేశ్ను కోల్పోయింది. కార్గిల్ విషయంలో ఎదురుదెబ్బ చూసింది. ఆర్థికంగానూ నష్టపోయింది. ఇప్పుడూ అదే ధోరణిని కనబరిస్తే పీఓకేను స్వాధీనం చేసుకోవడానికి భారత్ ఏమాత్రం వెనుకాడరాదని నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు పాక్ బలోచిస్థాన్ రూపంలో తిరుగుబాటు- ఎదుర్కొంటోంది. ఏ క్షణంలోనైనా బలోచిస్థాన్ విముక్తి జరగొచ్చు. పాకిస్థాన్‌కు అఫ్గానిస్థాన్‌తోనూ గొడవలు ఉన్నాయని అంటున్నారు. భారత్‌తో నేరుగా తలపడలేని పాకిస్థాన్ ఓ వైపు ఫేక్‌న్యూస్‌ను ప్రచారం చేస్తోందని హెచ్చరించారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని పాక్‌ను దనుమాడాలని కూడా సూచిస్తున్నారు.

## జనావాసాలతపై దాడులతో రెచ్చగొడుతున్న పాక్

న్యూఢిల్లీ: ఒక పక్క భారత దళాల ధాటికి విలవిలలాడుతున్నప్పటికీ.. పాకిస్థాన్ తన వక్ర బుద్ధి చూపిస్తూనే ఉంది. భారత్ పై మిస్సైళ్లతో దాడికి పాల్పడుతూ రెచ్చగొడుతోంది. జనావాసాలు లక్ష్యంగా దాడులకు పాల్పడుతూ రెచ్చొట్టే చర్యలకు దిగుతోంది. ఢిల్లీ, శ్రీనగర్‌తో పాటు, సరిహద్దు వెంబగి గ్రామాలపై దాడులకు తెగబడుతోంది. ఢిల్లీపై దాడి చేయడమే లక్ష్యంగా చేసిన దాడిని భారత్ సైన్యం ధీటుగా తిప్పికొట్టింది. పాకిస్థాన్ డ్రోన్లను మన సైన్యం ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్నా.. మళ్ళీ క్షిపణులు ప్రయోగిస్తోంది. తాజాగా ఢిల్లీని టార్గెట్ చేసుకున్న పాక్.. శనివారం ఫతా 2 క్షిపణి ప్రయోగించింది. అయితే.. ఫతా 2 క్షిపణిని భారతదళాలు కూల్చేసాయి. హర్యానాలోని సిర్సా సమీపంలో భారత వైమానిక రక్షణ దళాలు ఆ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసినట్లు సమాచారం. ఫతా 2 క్షిపణి ఉపరితలం నుండి ఉపరితలానికి 400 కిలోమీటర్ల రేంజ్ తో ఉంటుందని తెలుస్తుంది. శనివారం తెల్లవారుజామున, రావల్పిండి లోని నూర్ ఖాన్, పంజాబ్‌లోని చక్వాల్‌లోని మురిద్, షోర్కోట్‌లోని రఫీకితో సహా నాలుగు పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై భారత దళాలు దాడి చేసినట్లు సమాచారం. పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై దాడి జరిగినట్లు ఆ దేశ డైరెక్టర్ జనరల్ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి వెల్లడించారు. ఎల్‌ఓసీ వెంబడి 26 డ్రోన్లు కనిపించాయని.. వీటిలో అనుమానిత సాయుధ డ్రోన్లు ఉన్నాయి. బారాముల్లా, శ్రీనగర్, అవంతిపోరా, నగ్రోటా, జమ్మూ, ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫాజిల్కా, లాల్‌గఢ్ జట్టా, జైసల్మేర్, బార్మర్, భుజ్, కుర్బెట్ మరియు లఖీ నాలా ఉన్నాయి. విచారకరంగా, ఫిరోజ్‌పూర్‌లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్ దాడికి పాల్పడ్డట్టు ప్రభుత్వం తెలిపింది.భారత్‌పై క్షిపణులు, డ్రోన్లతో దాడులకు తెగబడుతున్న పాకిస్థాన్ తాజాగా శ్రీనగర్‌లో మరోసారి భారీ పేలుళ్లు సంభవించినట్లు ఆర్మీ అధికారులు పేర్కొన్నారు. శ్రీనగర్ విమానాశ్రయం సమీపంలో ఉదయం 11.45 గంటల ప్రాంతంలో రెండు భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయని తెలిపారు. ఈ పేలుళ్ల కారణంగా ప్రజలు భయాందోళనకు గురయ్యారని.. విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని అన్నారు. పేలుళ్ల శబ్దం వినిపించిన వెంటనే పలు ప్రాంతాల్లో సైరన్లు మోగించి.. ప్రజలను అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. అవంతిపురం సమీపంలో ఐదుసార్లు భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు అధికారులు పేర్కొన్నారు. శ్రీనగర్‌లోని దాల్ సరస్సులో క్షిపణి లాంటి వస్తువు పడినట్లు- గుర్తించామన్నారు.

## జాతీయరక్షణ నిధికి ఒక నెల జీతం విరాళం

అమరావతి: దేశ రక్షణ కోసం పోరాడుతున్న వీరజవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల వేతనం (రూ.2,17,000) జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇస్తున్నట్లు- ఎపి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఉగ్రవాద నిర్మూలనలో భారత సాయుధ దళాలు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణంగా నిలుస్తున్నాయని అన్నారు. భారతదేశం సాయుధ దళాలు చేస్తున్న ధైర్యసాహసాలు ప్రతి భారతీయునిలో గర్వాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న వీర జవాన్లకు సంఘీభావం తెలిపారు. తన నెల జీతాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చినట్లు- స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. ఈ మేరకు తన నెల జీతం రూ.2,17,000లను ఆన్ లైన్ ద్వారా జాతీయ రక్షణ నిధికి ట్రాన్స్‌ఫర్ చేసినట్లు-.. రిసిప్ట్‌ను కూడా ఆయన విడుదల చేశారు.

## తెలియదు.. గుర్తులేదు.. చెప్పలేను!..

అమరావతి: తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడికి సంబంధించి తనకు ముందస్తు సమాచారం లేదని, టీవీల్లో చూసే తెలుసుకున్నానని రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు, వైకాపా ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మరోసారి సీఐడీ విచారణలో పాతపాటే పాడారు. 'కార్యాలయంపై దాడికి వెళ్లాలని నేనెవ్వరినీ ప్రేరేపించలేదు. ఆ సమయంలో ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్నా' అని చెప్పగా.. అందుకు సంబంధించిన ఆధారాలివ్వాలని పోలీసులు అడిగారు. తర్వాత ఇస్తానంటూ ఆయన దాటవేత ధోరణిలో సమాధానమిచ్చారు. తెదేపా ప్రధాన కార్యాలయంపై దాడికి సంబంధించి 120వ నిందితుడిగా ఉన్న సజ్జలను శుక్రవారం గుంటూరు సీఐడీ పోలీసులు విచారించారు. ఉదయం 11.30కి కార్యాలయం లోపలికి వెళ్లిన ఆయన మధ్యాహ్నం 12.45 గంటలకు బయటకొచ్చారు. ఆ వ్యవధిలో సీఐడీ పోలీసులు 27 ప్రశ్నలు సంధించారు. వాటికి ఆయన నాకు తెలియదు.. నా పరిధి కాదు.. గుర్తులేదు.. నా అభిప్రాయం చెప్పలేను.. అంటూ సూటిగా స్పందించలేదని తెలిసింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సజ్జలకు వేసిన ప్రశ్నలు, ఆయనిచ్చిన సమాధానాలిలా ఉన్నాయి.

## కాశ్మీర్ ప్రజలకు అండగాఉంటాం



శ్రీనగర్: గత రెండు రోజుల నుంచి జమ్మూకశ్మీర్ సరిహద్దు ప్రాంతాలపై పాక్ జరుపుతున్న దాడుల్లో దాదాపు 20మంది పౌరులు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నష్టపరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం ఎప్పటికీ మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రస్థావరాలను భారత్ ధ్వంసం చేయడంతో.. పాక్ కూడా సరిహద్దు ప్రాంతాల్లో ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. నియంత్రణ రేఖ వెంట పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి దాడులకు తెగబడుతోంది. కశ్మీర్‌లోని శ్రీనగర్, రాజౌరి, పూంఛ్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో పాక్ డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో జమ్మూకశ్మీర్ ప్రభుత్వ అధికారి రాజ్‌కుమార్ థప్పా సహా దాదాపు 20మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా..పదుల సంఖ్యలో గాయపడ్డారు. పౌరులు, ప్రభుత్వ ఉన్నతాధికారి మృతి పట్ల జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కరోజు ముందే తాను అధ్యక్షత వహించిన ఆన్‌లైన్ సమావేశంలో రాజ్‌కుమార్ పాల్గొన్నారని.. ఇంతలోనే రాజౌరిలోని ఆయన ఇంటిపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. శనివారం వేకువజామున కూడా భారత్‌పై పాకిస్థాన్ సైన్యం దాడులకు పాల్పడింది. రాత్రి నుంచే సరిహద్దు రాష్ట్రాల్లో కొన్నిచోట్ల బాంబుపేలుళ్లు వినిపించడంతో అధికారులు అప్పటికప్పుడు విద్యుత్తు సరఫరా నిలిపివేసి 'బ్లాకౌట్' పాటించారు. శ్రీనగర్, పఠాన్ కోట్ ప్రాంతాల్లో ఉదయం కూడా పేలుళ్ల శబ్దాలు వచ్చినట్లు- స్థానికులు పేర్కొన్నారు. కాగా పాక్ దాడులను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది. సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు సైరన్లు మోగిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో మరోసారి శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో భారీగా పేలుళ్లు సంభవించినట్లు- శబ్దాలు వచ్చినట్లు- అధికారులు పేర్కొన్నారు.

## పాక్ కావాలనే రెచ్చగొడుతోంది..

పాకిస్థాన్ కావాలనే భారత్‌ను రెచ్చగొడుతోందని, యుద్ధానికి పురిగొల్పుతోందని ఆర్మీ రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ ఏఆర్కే రెడ్డి అన్నారు. ఒకవేళ ద్వైపాక్షిక చర్చలు, వెనక్కి తగ్గుతామని ప్రకటించినా ఆ దేశాన్ని అంత సులువుగా నమ్మకూడదన్నారు. భారత్‌తో యుద్ధానికి కాలు దువ్వితే పాక్ ఆక్రమిత కశ్మీర్, బలోచిస్థాన్ వంటివి కోల్పోవాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. గత ఉదంతాలను పాక్ ఓసారి గుర్తు చేసుకోవాలన్నారు. ఈ మేరకు 'ఆపరేషన్ సిందూర్', తదనంతరం భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల గురించి ఈనాడు.నెట్‌తో ఎక్స్‌క్లూజివ్‌గా మాట్లాడారు. కార్గిల్ యుద్ధ సమయంలో నార్తర్న్ కమాండ్‌కు చీఫ్ స్టాఫ్‌గా వ్యవహరించిన ఆయన.. వివిధ అంశాలపై మాట్లాడారు. ఆయన మాటల్లోనే..పహల్గాంలో పర్యాటకానికి వచ్చిన వారిని మతం అడిగి మరీ పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. దానికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. భారత్ కేవలం పాక్ ఉగ్రస్థావరాల మీదే దాడికి పాల్పడింది. మిలటరీ, పౌరుల జోలికి పోలేదు. భారత్ తనంతట తానుగా యుద్ధాన్ని కోరుకోవడం లేదనడానికి ఇదే నిదర్శనం. పాక్ పరిస్థితి వేరు. ఆర్థికంగా అంతంత మాత్రంగానే ఉన్నా.. భారత్‌ను చూసి ఓర్వలేక కావాలనే కయ్యానికి కాలు దువ్వుతోంది. అక్కడి ప్రజలను, దేశ ఆర్థిక పరిస్థితి గురించి పట్టించుకునే పరిస్థితిలో ఆ దేశం లేదు. అక్కడి మిలటరీ ఏం చెప్తే అది. ఉగ్రవాదాన్ని మాత్రం వారు వదలరు. లష్కరే తయ్యిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్ర ముఠాలను స్ట్రాటజిక్ అసెట్‌లుగా ఆ దేశం భావిస్తోంది. ఉగ్రవాదుల్ని ముందు పెట్టి మిలటరీ వెనకుండి నడిపిస్తోంది.మన సన్నద్ధతలో మనం ఉండాలి..భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని ఓ వైపు అక్కడి విదేశాంగ శాఖ చెబుతోంది. మరోవైపు తమ సైన్యాన్ని సరిహద్దులవైపు నడిపిస్తోంది. మన దృష్టి మరల్చేందుకు పాక్ ఇలాంటి కుయుక్తులను పన్నుతుంటుంది. పాక్ ఎప్పుడు ఏ మూల నుంచైనా దాడి చేసే అవకాశం ఉంది. మన సన్నద్ధతలో మనం ఉండాలి. పాక్ ఓ వైపు డ్రోన్లను ప్రయోగిస్తోంది. స్కూళ్లు, ప్రార్థనా మందిరాలు, ఆస్పత్రుల మీద దాడులు చేస్తోంది. మనం పాక్ పౌరుల జోలికి పోకపోయినా.. దాయాది దేశం మాత్రం ఉన్మాదంతో ఈ తరహా దాడులకు పాల్పడుతోంది. తమ ఆర్మీ బలమైనదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తోంది. వాస్తవానికి అక్కడి పౌరులకే ఆర్మీ అంటేనే ఏహ్య భావం. వాళ్ల పట్ల ప్రజలకు ఉన్నది భయమే తప్ప.. గౌరవం కాదు.

# ‘జగన్’ పాదయాత్ర కలలు...!?

దేశం మొత్తం ఒక మూడ్‌లో ఉంటే..మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మరో మూడ్‌లో ఉన్నారు. ఆయనకు అర్జంట్‌గా ముఖ్యమంత్రి సీటు దక్కాలి. దాని కోసం ఏమి చేయాలో... ఎలా చేయాలో అనేదానిపైనే 24గంటలూ..మథనపడుతున్నట్లున్నారు. పిల్లాడు చాక్లెట్ కోసం ఏడ్చినట్లు జగన్ సిఎం సీటు కోసం గుక్కపట్టి ఏడుస్తున్నాడు. తన సిఎం సీటును చంద్రబాబు ఎత్తుకుపోయాడు..తన సీటు తనకు ఇప్పించాలనే విధంగా ఆయన చేస్తోన్న వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో హాస్యోక్తులు ప్రత్యక్షం అవుతున్నాయి. నిన్న కాక మొన్ననే కదా..ఎన్నికలయి పోయింది...మరి అప్పుడే రేపో..ఎల్లుండో మళ్లీ ఎన్నికలు జరుగుతాయన్నట్లు జగన్ పాదయాత్ర చేస్తా..పాకుడుయాత్ర చేస్తా అంటూ చేస్తోన్న వ్యాఖ్యలు స్వంత పార్టీ వారికే ఇరక్తి కల్గిస్తున్నాయి. ఐదేళ్లకు ఎన్నుకోబడిన ప్రభుత్వానికి ఇంకా ఏడాది కూడా పూర్తి కాకుండానే..వాళ్లంతా విఫలం అయ్యారు. ఇక తననే ప్రజలు సిఎంగా ఎన్నుకుంటారని, వీలైతే..రేపే సీటు మీద కూర్చోబెడతారని..ఆయన చేస్తోన్న ప్రకటనలు పార్టీ నేతలకు చిరాకు పుట్టిస్తున్నాయి. మొన్నటి ఎన్నికల్లో ఘోరాతిఘోరంగా ప్రజలు ఓడించినా..ఎందుకు తనను ఓడించారనే దానిపై కనీస సమీక్ష చేసుకోకుండా..ఓటమిని ఈవిఎంల మీదకు నెట్టేసి..దర్జాగా బెంగుళూరు-విజయవాడ మధ్య తిరుగుతూ..అప్పడప్పుడూ పరామర్శ యాత్రలు చేస్తోన్న ఆయన తీరును పార్టీలో ఇంగితం ఉన్నవారు పరోక్షంగా ఖండిస్తున్నారు. ఆయన మారడు..ఆయనకు కావల్సింది ప్రజల సంక్షేమం కాదు..తన ఆస్తుల పెంపు..సిఎం సీటు..బటన్ నొక్కుడు..ఇవే ఆయనకు ప్రధానంగా కావాల్సింది. ఎంత సేపూ



తనకు సిఎం సీటు ఎప్పుడు దొరుకుతుందా...? అనే ఆసక్తే తప్ప..ప్రజలకు మేలు చేయాలి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఇంగితం ఆయనకు ఇంతైనా లేదని వారు ఆక్షేపిస్తున్నారు.ఒకసారి చూద్దామని ప్రజలు ఓటు వేస్తే..అదేదో తన ప్రతిభ అన్నట్లు..రెచ్చిపోయి..అన్నివర్గాలను నానా ఇబ్బందులకు గురిచేసి..అగచాట్లు పెట్టిన విషయాన్ని ఆయన మరిచిపోయినంత తొందరగా ప్రజలు మరిచిపోతారా..? వందేళ్లకు సరిపడా పాపాల లెక్క అప్పుడే తేలుతుందా..? ప్రజలు అమాయకులు..అనాథలు..చిల్లరకు ఆశపడేవాళ్లు అన్న ఆయన దృక్పథంలో ఇంతైనా మార్పురాలేదని..తాను ఏమి చెప్పినా వినే గొర్రెలు ఉన్నాయన్న ధైర్యంతో..ఆయన చేస్తోన్న ప్రగల్భాలు..ఎందుకూ పనికిరావని ఆయన తెలుసుకోలేకపోతున్నారని కూడా ఆ పార్టీ నాయకులు పరోక్ష చర్చల్లో చెబుతున్నారు. అప్పట్లో 175కు 175 అంటే అమాయకంగా నమ్మామని...ఈసారి టిడిపికి సింగిల్‌డిజిట్ అంటూ..ఆయన కలల్లో విహరిస్తున్నారని ఇవన్నీ..అయ్యే వ్యవహారాలు కావని వారు ఎద్దేవా చేస్తున్నారు. తాను రోడ్డు మీదకు వస్తే..వేలాది మంది వస్తారని, తద్వారా..తన బలం చూపించుకుని మరోసారి అధికారసోపానానికి ఎగబాకాలని ఆయన కలలు కంటున్నారు. అయితే.. ప్రజలు ఒకసారి మాత్రమే నమ్ముతారు..మాటి మాటికి నమ్మడానికి వాళ్లు వెర్రివాళ్లు కాదు. నాలుగేళ్ల సమయం ఉన్న పరిస్థితుల్లో ఎవరైనా ఏమి చేస్తారు..పార్టిని కాపాడుకుంటూ. .పటిష్టపరుచుకుంటారు.. కానీ..ఈయన మాత్రం కలల్లోనే విహరిస్తున్నారనే భావన వారు వ్యక్తం చేస్తున్నారు.



తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ను దర్శించుకున్న టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు గారు, ఈ.వో. శ్యామలరావు గారు, బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి గారు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య గారు, గంగమ్మ ఆలయ ఈ ఓ జయకుమార్ గారు తదితరులు.

## మంత్రి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బుడ్డా



నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అనంతరం వారు శ్రీశైలం నియోజకవర్గ సమస్యల గురించి నియోజకవర్గ గా అభివృద్ధి గురించి వారుఇరువురు చర్చించుకోవడం జరిగింది .. వారి వెంట రామలింగారెడ్డి , తులసి రెడ్డి ఉన్నారు



ప్యాపిలి మండలం రాచర్ల సమీపానఎర్రమల కొండలలో వెలిసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీలక్ష్మి కంబగిరి నరసింహస్వామి సన్నిధిలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారథి రెడ్డి పాల్గొన్నారు. వారి రాకకు ఆలయ ఈఓ ఎం .రామకృష్ణ ఆలయ ముఖ్య అర్చకులు స్వాగతం పలికి స్వామిఅమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాలువలతో పూలమాలలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఔకు పట్టణ నాయకులు గూడాల మురళీధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి ,ఎస్ కొత్తూరు ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడ హైవేపై శాటిలైట్తో టోల్!

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై తెలంగాణలో పంతంగి (చౌటుప్పల్),కొర్లపహాడ్ (కేతేపల్లి), ఏపీలో చిల్లకల్లు (నందిగామ) టోల్ ప్లాజాల వద్ద ప్రస్తుతం శాటిలైట్ ద్వారా టోల్ వసూలు జరుగుతోంది. వాహనం ఆగనవసరం లేకుండానే శాటిలైట్ విధానం ద్వారా టోల్ దానికదే వసూలవుతోంది. దీంతో తమ వాహనాలకు ఫాస్టాగ్ లేకున్నా టోల్ చెల్లింపు ఎలా జరిగిందా! అని వాహనదారులు ఆశ్చర్యపోతున్నారు




# గోబెల్స్ ప్రచారాన్ని నమ్ముకున్న పాక్ !

పోరాడే శక్తి లేకపోవడంతో ఇప్పుడు పాకిస్థాన్ అబద్దాల ప్రచారంలో దూసుకుపోతోంది. యుద్ధంలో తామేదో విజయం సాధించి, భారత్‌పై పైచేయి సాధించామని ప్రపంచానికి తెలియచేసి మార్కులు కొట్టేయాలన్న తపనలో అబద్ధాలను నమ్ముకుంది. అయితే పాక్ కుయుక్తులు తెలిసిన ప్రపంచదేశాలు వీటిని నమ్మకున్నా...ఫేక్ వార్తలను ప్రచారం చేస్తోంది. జర్మనీ నియంత వెంట ఉన్న గోబెల్స్‌ను మించి ప్రచారం చేస్తోంది. గోబెల్స్ ఉంటే ఆయన ఆశ్చర్య పోయేలా ప్రచారాలను పేలుస్తోంది. జన్మన్ నియంత హిట్లర్‌ను ముంచినట్లే ఇప్పుడు పాక్‌ను కూడా ఈ ప్రచారాలు ముంచడం ఖాయం. ఇకపోతే పాక్‌కు మద్దతుగా ఏ ఒక్కదేశం ముందుకు రావడం లేదు. అలాగే టర్కీ వచ్చినా దాని పాత్ర నామమాత్రమే. రెండురోజుల యుద్దానికే పాక్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. అనవసరంగా తోక కాల్చుకున్నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి ఏర్పడింది. భారత్ ప్రతిదాడులతో పాక్ కకావికలం అవుతోంది. అసలు యుద్ధం ముందున్నది. దీంతో పాక్ దిమ్మతిరిగేలా భారత్ సమాధానం ఇవ్వనుంది. ఇవన్నీ పాక్ పాలకులకు, అక్కడి సైన్యానికి తెలుసు. అయితే ప్రజలను నమ్మించాలి. నమ్మించలేక పోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారు. క్రికెట్ ఓడిపోతేనే అక్కడి ప్రజలు రాళ్లతో కొడతారు. అలాంటి యుద్ధమంటే ఆషామాషీ కాదు. అ÷-దుకే భారత్ బలగాలను దెబ్బ తీసామని, విమానాశ్రయాలు కూల్చామని, భారత్ యుద్ధవిమానాలను కూల్చేశామని అబద్దాలు ప్రచారం చేస్తోంది. దీనిని భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తోంది. అసలు వాస్వాలను ప్రపంచానికి తెలియచేస్తోంది. భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహిస్తున్న నేపథ్యంలో పాకిస్థాన్ తప్పుడు ప్రచారంతో సోషల్‌మీడియాలో ఇలా వక్రబుద్ధిని చాటుకుంటున్నది. దాయాది చేస్తున్న అసత్య ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం తిప్పికొడు తున్నది. సామాజికమాధ్యమాల్లో ప్రసారమవుతున్న వార్తల్లో నిజానిజాలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. శుక్రవారం మీడియాలో పలు అంశాలు ప్రచారం కాగా, వాటిపై పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ చేసి, దేశప్రజలకు వాస్తవాలకు నివేదించింది. పాకిస్థాన్‌తోపాటు పలు మీడియా సంస్థలు కూడా పాత ఫొటోలు, వీడియోలను ప్రస్తుత యుద్ధానికి సంబంధించినవిగా చిత్రీకరిస్తూ అసత్యప్రచారానికి పూనుకుంటున్నది. దీనిపై భారత్ ముందస్తుగా స్పందిస్తూ వాస్తవాలు, పారదర్శకతతో తప్పుడు సమాచారానికి చెక్ పెడుతూనే ఉన్నది. నిజానికి భారత్ ప్రతిదాడితో పాక్‌లో అనేక స్థావరాలు దెబ్బ తిన్నాయి. నాలుగు ఫైట్ జెట్లను భారత దళాలు కూల్చేశాయి. లాహోర్ విమాన వ్యవస్థను కుప్పకూల్చింది. ఇవన్నీ బయటకు రాకుండా పాక్ నానా తంటాలు పడుతోంది. ఇందుకోసం అబద్దాలను, అర్థసత్యాలను ప్రచారం చేస్తోంది. వీటిని భారత రక్షణ శాఖ ఫొటోలతో సహా ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ ప్రపంచాన్ని అప్రమత్తం చేస్తోంది. అలాగే భారతదేశ ప్రజలు ఆందోళనకు, భావోద్వేగాలకు గురికాకుండా చూస్తున్నది. సందేహాలకు తావులేకుండా చేస్తున్నది. అంతేకాదు ప్రజలకు సైతం నకిలీ వార్తలను ఎలా గుర్తించాలో అవగాహన కల్పించే ప్రచారాలకు శ్రీకారం చుట్టింది. పాకిస్థాన్ వైమానికదళం శ్రీనగర్ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుందని, పలు జెట్ విమానాలను కూల్చడంతోపాటు-, భారత సైనికులను పట్టుకుందని, ఈ దాడిలో భారత్ తీవ్రంగా నష్టపోయిందని పాకిస్థాన్ మీడియా చానళ్లు ప్రచారం చేశాయి. పాక్ మంత్రులు సహా ఉన్నతాధికారులు ఆ కంటెంట్‌ను ప్రచారం చేశారు. భారత్ దీనిపై వెంటనే స్పందించింది. రియల్ టైమ్ ఫ్యాక్ట్‌చెకింగ్ ద్వారా ఆ వీడియో మూలాలను గుర్తించింది. పాక్ అసత్య ప్రచారానికి చెక్ పెట్టింది. వాస్తవానికి ఆ దృశ్యాలు 2024 ప్రారంభంలో పాకిస్థాన్‌లోని ఖైబర్‌లో జరిగిన మత ఘర్షణలకు సంబంధించినవిగా తేటతెల్లం చేసింది. తమదేశంలోనే జరిగిన దాడిని భారత్‌లో జరిగిన దాడిగా నమ్మించే ప్రయత్నం పాక్

చేసింది. భారత బ్రిగేడ్ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసినట్టు పాకిస్థాన్ మరో పుకారును సృష్టించింది. దానిని కూడా భారత్ తేటతెల్లం చేసింది. సెప్టెంబర్ 2024లో రాజస్థాన్‌లోని బార్మర్‌లో ఎంఐజీ 29 జెట్ క్రాష్ అయింది. ఆ పాత చిత్రాన్నే వక్రీకరించి పాకిస్థాన్ అనుకూల సోషల్ మీడియా అసత్య ప్రచారానికి తెరతీసింది. దానిని కూడా భారత్ ఆధారాలతో బయటపెట్టింది. కశ్మీర్‌లో కనీసం 3 భారతీయ జెట్‌లు కూలిపోయాయని చైనా డైలీ ప్రచారానికి పూనుకుంది. అయితే భారత్ దానిలో నిజానిజాలను బయట పెట్టింది. చైనా డైలీ ప్రచారం చేసిన చిత్రం 2019 నాటి ఒక సంఘటనకు సంబంధించిందని ఆధారాలతో బయటపెట్టింది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేరిట ఫేస్‌బుక్‌లో దుండగులు ఒక ఫేక్ అకౌంట్‌ను సైతం సృష్టించారు. పాకిస్థాన్ రహస్యంగా సైబర్ అటాక్స్ చేస్తున్నదని, పౌరులు మెస్‌జ్‌లను క్లిక్ చేయవద్దని తెలుపుతూ ఆ అకౌంట్‌లో ఒక పోస్టును పెట్టారు. భారత్ వెంటనే దీనిపై స్పందించింది. అజిత్ దోవల్‌కు ఫేస్‌బుక్ అకౌంటే లేదని తేల్చిచెప్పింది. నకిలీ ప్రొఫైల్ అని వెల్లడించింది. ముజఫరాబాద్‌లో సుఖోయ్ 30ఎంకేఐ విమానం కూలిపోయిందని, అందులో ఒక భారతీయ పైలట్ సజీవంగా ఉన్నాడని పాకిస్థాన్ సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రచారానికి పూనుకున్నాయి. అయితే అది అవాస్తమని భారత్ తేల్చింది. భారత వైమానిక దళానికి చెందిన ఈ సుఖోయ్ 2014 అక్టోబర్14 మహారాష్ట్రలోని పూణే- అహ్మద్‌నగర్ హైవే సమీపంలోని కుల్వాడి గ్రామంలోని ఉంద్రేవస్తి వద్ద కూలిపోయింది. దానిని తాజా యుద్ధానికి సంబంధించిందంటూ పాక్ వక్రీకరించింది. దానిని పాక్ ఆర్మీ కూల్చినట్లుగా ప్రాచారం చేసుకుంది. ఆ పోస్టను షేర్ చేయవద్దని భారత్ స్పష్టంచేసింది. జమ్ము వైమానికదళ స్థావరంలో భారీగా వరుస పేలుళ్ల జరిగాయని కూడా పాక్ ప్రచారానికి తెరతీసింది. దాన్ని కూడా భారత్ తిప్పికొట్టింది. పాక్ ప్రచారం చేస్తున్న ఫొటో ఆగస్టు 2021లో కాబూల్ విమానాశ్రయంలో జరిగిన పేలుడుకు సంబంధించినదని బహిర్గతం చేసింది. తప్పుడు సమాచారంతో మోసపోవద్దని, కంటెంట్‌ను షేర్ చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని పౌరులకు సూచించింది. జలంధర్‌లో జరిగిన డ్రోన్ దాడికి సంబంధించిన వీడియోను ప్రజల్లో భయాందోళనలను సృష్టించడానికి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయితే అది ఎప్పుడో పొలాల్లో జరిగిన అగ్నిప్రమాదానికి సంబంధించిన వీడియో అని తేల్చింది. అదేవిధంగా పాకిస్థాన్ సైన్యం ఒక భారతీయ సైనికపోస్ట్‌ను నాశనం చేసిందని, అందుకు సంబంధించినదిగా చెప్తూ ఓ వీడియో వైరల్ చేసింది. అది అసత్యమని పీఐబీ గుర్తించింది. భారత సైన్యంలో 20 రాజ్ బెటాలియన్ అనే యూనిట్ లేదని, ఆ వీడియో ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రచారం చేస్తున్నారని తెలిపింది. భారతదేశంపై పాకిస్థాన్ ప్రతీకారంగా క్షిపణి దాడి చేసిందనే సోషల్ మీడియాలో ఓ వీడియో చక్కర్లు కొడుతున్నది. అయితే అది కూడా అసత్యమని పీఐబీ నిర్ధారించింది. షేర్ చేసిన వీడియో 2020 సంవత్సరంలో లెబనాన్‌లోని బీరుట్‌లో జరిగిన పేలుడుకు సంబంధించినదని తేల్చిచెప్పింది. జమ్ముకశ్మీర్‌లోని రాజౌరిలో ఆర్మీ బ్రిగేడ్‌పై ఫిదాయీన్ దాడి జరిగిందనేది కూడా అసత్యమని పీఐబీ నిర్ధారించింది. సైనిక సిబ్బంది (సీవోఏఎస్) చీఫ్ జనరల్ వీకే నారాయణ్, నార్తర్న్ కమాండ్ ఆర్మీ అధికారికి సైనిక సంసిద్ధతకు సంబంధించి ఒక రహస్య లేఖను పంపారనేదిని అబద్ధమని, జనరల్ వీకే నారాయణ్ సీవోఏఎస్ కాదని, ఆ లేఖ పూర్తిగా నకిలీదని పీఐబీ స్పష్టంచేసింది. భారత సైన్యం అమృత్‌సర్‌లోని సొంత పౌరులపై దాడి చేయడానికి అంబాలా ఎయిర్‌బేస్‌ను ఉపయోగించుకుందని కూడా పాకిస్థాన్ సోషల్‌మీడియాలో అసత్యప్రచారం చేసింది. ఇది పూర్తిగా అవాస్తవమంటూ పీఐబీ తెలిపింది. భారతదేశంలోని విమానాశ్రయాల్లోకి ప్రయాణికులను నిషేధించారని కూడా ఒక పోస్ట్ వైరల్‌గా మారింది. ఆ నకిలీ కథనాన్ని పీఐబీ ఖండించింది. అసత్య ప్రచారాలు, వైరల్ అవుతున్న చిత్రాలు, వీడియోలకు సంబంధించిన వాస్తవాలను ఎప్పకప్పుడు రట్టు- చేస్తూ పాక్, దాని అనుకూల శక్తుల ప్రచారానికి అడ్డుకట్ట వేస్తున్నది.

# ఆదోని డివిజన్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత స్థలం కేటాయించి భవన నిర్మాణం పూర్తి చేయాలని DSF,PDSO విద్యార్థి సంఘాలుగా డిమాండ్

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్) శనివారం:-**



PDSO రాష్ట్ర నాయకుడు తిరుమలేష్ %ఋాఖీ% జిల్లా కార్యదర్శి ఉదయ్ మాట్లాడుతూ..... ఆదోని చుట్టుపక్కల గ్రామాల నుంచి వందల మంది విద్యార్థులు ఆదోనికి చదువుకోడానికి వస్తున్నారు కానీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత స్థలం లేదు.... సొంత భవనం లేదు..... ఇప్పటికీ కూడా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అద్దె భవనంలో కళాశాల నడపాల్సినటువంటి పరిస్థితి ఏర్పడింది...అలాగే ఆదోని డివిజన్ లో చాలా సంవత్సరాల నుంచి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని గతంలో ఎన్నో ఉద్యమాలు చేయడం జరిగింది. కానీ ఇప్పటివరకు ప్రభుత్వాలు మారుతున్న కూడా ఆదోనికి మాత్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత స్థలం లేదు.. సొంత భవన నిర్మాణం లేదు... చాలా సిగ్గుచేటు కాబట్టి తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించి భవన నిర్మాణం పూర్తి చేయాలని డి.ఎస్.ఎఫ్ పి.డి.ఎస్.ఓ విద్యార్థి సంఘాలుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అలాగే మైనారిటీ ఐటిఐ కళాశాల భవన నిర్మాణం కూడా పూర్తిచేసి వచ్చే అకాడమీ కేర్ అంత పూర్తి చేసి అడ్మిషన్లు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాము... లేని పక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేసేందుకు సిద్ధమవుతామని మరొక్కసారి కూటమి ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము.... ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ నాయకులు డివిజన్ కార్యదర్శి శివ, పట్టణ కార్యదర్శి రాజేష్ డిఎస్ఎఫ్ నాయకుడు హనుమేష్ రఘు వీర తదితరులు పాల్గొనడం జరిగింది.

# సైనికులకు నైతిక మద్దతు ఇస్తాం

## కడప డిసిసిబి ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



పాకిస్తాన్ మీద చేస్తున్న ధర్మ యుద్ధానికి ప్రతి ఒక్కరి నైతిక మద్దతు అవసరమని ఉమ్మడి కడప జిల్లా కోపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు సైన్యానికి సూర్య శక్తి తోడు ఉంటుందని ఆయన తెలిపారు పాకిస్తాన్ ధర్మ యుద్ధానికి ఎప్పుడు కూడా పాల్పడిన సందర్భాలు లేవన్నారు పాకిస్తాన్ భారతదేశాన్ని మొదటినుంచి శత్రు దేశంగా చూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు కానీ భారతదేశం పాకిస్తాన్ ను మిత్ర దేశంగానే చూస్తూ వచ్చిందన్నారు పాకిస్తాన్లో ఎన్నో ఉగ్ర శిబిరాలు ఉన్నాయి. ఉగ్రవాదులు పాకిస్తాన్ దేశం ఎప్పటినుంచో పెంచి పోషిస్తున్నట్లు సూర్యనారాయణ రెడ్డి ఆరోపించారు

దేశం కోసం దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలర్పించిన అమర వీరుడు మురళీ నాయిక్ పాకిస్తాన్ యుద్ధంలో సత్యసాయి జిల్లాకు చెందిన సైనికుడు మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరంలిసరిహద్దుల్లో మురళీ నాయిక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలు దేశానికే కాక రాష్ట్ర ప్రజలందరికీ స్పూర్తిదాయకమని కడప జిల్లా ఉమ్మడి కోపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు దేశ రక్షణలో భాగంగా జరిగిన పోరాటంలోరాష్ట్రానికి చెందిన వీరజవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారని ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆయన ఆకాంక్షించారు. మురళీ నాయిక్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన యువ జవాను మురళీ నాయక్ పేరు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని దేశ రక్షణలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమకు యావత్ దేశం గర్విస్తోందన్నారు. జవాన్ల త్యాగాల వల్లే మనం సురక్షితంగా జీవించగలుగుతున్నామని సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు

# కడప జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలను కలిసిన డిసిసి బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ని శనివారం వారి కార్యాలయం లో మర్యాధపూర్వకంగా కలిసిన కడప డిసిసి బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అలాగే కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను కలిసి పుష్ప గుచ్చాలు. అందించారు

# క్రీడాకారులకు పౌష్టిక ఆహారం ముఖ్యం



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఆళ్లగడ్డలో శ్రీ సోముల రమణారెడ్డి ఆర్ ఆర్ అకాడమీలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులకు ఆళ్లగడ్డ సీనియర్ క్రీడాకారుడు రమణారెడ్డి గారి ప్రియ శిష్యుడు శ్రీ కోటి గురు ప్రసాద్ , ( ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ శాఖల విధులు నిర్వహిస్తున్నారు ) పౌష్టికాహారం , కోడిగుడ్డు , అరటిపండు , బ్రెడ్ బటర్ లను క్రీడాకారులకు పంపిణీ చేశారు.కోటి మాట్లాడుతూ గతంలో రమణారెడ్డి క్రీడలను,క్రీడాకారులను ఆళ్లగడ్డలో చేసిన సేవలు మేము ఎప్పటికీ మరువలేము అని అన్నగారి ఆదర్శంతో మా వంతు సహాయ సహకారాలు ఆళ్లగడ్డలో క్రీడాకారులకు ఎప్పుడూ ఉంటాయని ఆర్.ఆర్ అకాడమీలో శిక్షణ ఇస్తున్నటువంటి కోచ్ సుబ్బరాయుడు కూడా చిన్నతనంలో మా దగ్గర క్రికెట్ నేర్చుకోవడం జరిగినది అని, అంకిత భావంతో పనిచేసేటువంటి వారిలో సుబ్బరాయుడు ముందు ఉంటారని చెప్పడానికి ఎటువంటి సందేహం లేదు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్ శేషు , పనింద్ర , ప్రవీణ్ కుమార్,పాల్గొన్నారు.

# వెదజల్లుతున్న దుర్వాసన

## ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు సిసి రోడ్డు నిర్మించాలని డిమాండ్

**డుంబ్రిగుడ :ఉదయం న్యూస్**



మండల కేంద్రం డుంబ్రిగుడ పై వీధిలో సిసి రోడ్డు లేక మామిడి చెట్టు వద్ద వీధి రోడ్డంతా వర్షాల కారణంగా పూర్తిగా బురద మయంగా మారి పలు చెప్తా చదారాలతో మురుగునీరు అక్కడే నిల్వ ఉండడం వల్ల పలు దుర్వాసనలు వెదజల్లుతున్నాయని డుంబ్రిగుడ గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. దీంతో చెత్తాచెదారాలు, మురుగునీరు నిల్వ ఉండడం వల్ల మలేరియా దోమలు రోజు రోజు వృద్ధి చెంది మలేరియా, టైఫాయిడ్ వంటి రోగుల బారిన పడే అవకాశం ఉందని గ్రామస్తులు భయాందోళన గురవుతున్నారు. గత ఆరు సంవత్సరాలుగా మామిడి చెట్టు వద్ద సిసి రోడ్డు నిర్మించాలని అనేకమార్లు మండల అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడం విచారకరమని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఈ విషయంపై ఉన్నత అధికారులు స్పందించి తక్షణమే డుంబ్రిగుడ పై వీధి మామిడి చెట్టు వద్ద సిసి రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రద్దీకి తగిన బస్సులు లేక..ఆళ్లగడ్డ బస్టాండ్లో ప్రయాణికులు ఇక్కట్లు



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం క్షేత్రానికి ప్రయాణికుల రద్దీకి తగినట్లు ఆర్టీసీ అధికారులు బస్సులు నడపకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎగువ దిగువ అహోబిలం ఆలయాలలో పామిలేటయ్య వారాలు, అహోబిలంలో ఉత్సవాల సందర్భంగా శనివారం భారీ సంఖ్యలో ప్రయాణికులు ఆర్టీసీ బస్టాండ్ కు వచ్చారు. ఆర్టీసీ అధికారులు కనీసం ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయకపోవడంతో మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ డి.ఎం వివరణ కోరగా 6 బస్సులు నడుపుతున్నట్లు సమాధానం ఇచ్చారు. దీనితో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలు ఆటోలలో ప్రయాణించాల్సి వస్తున్నది. ఒకవైపు ఆర్టీసీ అధికారులు సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలని ప్రైవేట్ వాహనాలలో ప్రయాణించి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని అంటున్నప్పటికీ.. అది కేవలం కాగితాలకే పరిమితమైంది. తిరునాళ్లు బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక బస్సులు నడిపి అధిక చార్జీలను వసూలు చేస్తున్న అధికారులు ప్రత్యేక దినాలలో భక్తులను పట్టించుకోకపోవడం విమర్శలకు దారితీస్తున్నది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు అహోబిలం క్షేత్రానికి ప్రత్యేక బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఘనంగా కోటి గౌరమ్మల నిమజ్జన కార్యక్రమం




**ఉదయం న్యూస్ వనపర్తి**

ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు మహిళా సంఘం కోటి గౌరమ్మల నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల సంగమేశ్వర నదిలో కోటి గౌరమ్మల నిమజ్జన కార్యక్రమంలో వనపర్తి ఆర్యవైశ్య సంఘం కన్వీనర్ పూరి బాలరాజు మరి అదే విధంగా మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి అనంత పద్మావతి గుబ్బ మాధవి కొండూరు మంజుల ప్రవీణ్ కొంపల శ్రీలక్ష్మి సుప్రియ గారి ఆధ్వర్యంలో బచ్చు వెంకటేష్ బచ్చు రాము సాయి ప్రసాద్ పాల్గొనడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో వనపర్తి జిల్లా లో పెద్ద ఎత్తున కోటి గౌరమ్మల కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ఈరోజు సోమశిల గ్రామంలో సప్త నదులు లో కలపడం జరుగుతుంది కోటి గౌరవంలను కలపడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ ఆర్యవైశు ్యలు నలుమూలల జిల్లా నుండి పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా మల్లు భట్టి విక్రమార్క దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలులి



**ఉదయం న్యూస్ వనపర్తి.**

ఈరోజు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క మరియు మల్లు నందిని విక్రమార్క వివాహ వార్షికోత్సవ సందర్భంగా మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి ఘనంగా సంబరాలు నిర్వహించారు మరియు మల్లు భట్టి విక్రమార్క కి నందిని విక్రమార్క కి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్, షేక్ షన్ను నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు, నిడమనూరు వంశీకృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ మైలవరపు లక్ష్మి స్వాతి, బాహటం వనజ, పట్టణ కాంగ్రెస్ నాయకులు మోదుగు బాబు, బండారు నరసింహారావు, కోట నాగరాజు, మైలవరపు చక్రి, ఎర్రగుంట రమేష్, గౌసుద్దీన్, మాగం ప్రసాద్ ఎర్రగుంట రమేష్, దోర్నాల సునీల్, జమీల్ పాషా, ఎండి రహీం కర్నాటి శ్రీను, ఓబుల్ లక్ష్మారెడ్డి, దూదేకుల జానీ బాహటం శ్రీనివాసరాజు మొదలగు వారు పాల్గొన్నారు

# జాతరను ప్రశాంతం గా జరుపుకుందాం డి వై యస్ పి నరసింహ మూర్తి

## శాంతిభద్రతలు పరిరక్షణకు చర్యలు తీసుకోండి డీఎస్పీకి బీపీఅగ్రహారం వాసుల వినతి



**ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి మే 10**

శ్రీకాళహస్తి పట్టణంలోని బీపీఅగ్రహారంలో ప్రతియేటా నిర్వహించే గంగమ్మ జాతరలో అనవాయితీగా కొనసాగే పూర్వపు అచారాలకు ఎటువంటి అటంకాలు లేకుండా చూడాలని డీఎస్పీ నరసింహమూర్తికి ఈ ప్రాంత వాసులు విన్నవించారు. ఆ మేరకు శనివారం డీఎస్పీని కలిసి రాతపూర్వకంగా వినతిపత్రం అందించారు. ఈ నెల 13, 14 తేదీలలో గంగమ్మ జాతర జరుగుతుందని తెలిపారు. పూర్వకాలం నుంచి కూడా కొనసాగుతూ వస్తున్న సాంప్రదాయాన్ని కొంత మంది అడ్డుకోవాలనే ప్రయత్నం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో గంగ జాతరను నిర్వహణ కోసం అనవాయితీగా వస్తున్న అచారాలకు భంగం కలుగకుండా చూడాలని కోరారు. అలాగే జాతర సందర్భంగా ఎటువంటి వివాదాలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని విన్నవించారు. ఆ మేరకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఎస్పీ వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ కమిటీ సభ్యులు, పలువురు బీపీఅగ్రహారం వాసులు, యువత పాల్గొన్నారు.


# ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభోత్సవానికి ముఖ్యతిగా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి

Oఉదయం న్యూస్ వనపర్తి

నెల 18న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుము లరేవంత్ రెడ్డి నల్లమల్ల ఏజెన్సీ ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభోత్సవానికి ముఖ్యతిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారు.... విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాట్లను పర్యవేశిస్తున్న అచ్చంపేట స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.( నేడే శనివారం) మన్ననూర్ నల్లమల్ల ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో జిల్లా అధికారులతో బేటి అయ్యారు. చిత్రంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైబన్ గైక్వేడ్. నాగర్ కర్నూల్ జిల్లా డిపిఓ రోహిత్ గోపిడి. అచ్చంపేట రెవెన్యూ డివిజనల్ అధికారిరాలు మాదేవి. అచ్చంపేట డిఎస్పీ శ్రీనివాసులు. అచ్చంపేట డివిజన్ సిఐలు ఎస్ఐ లు. తాసిల్దార్లు. ఎంపీడీవోలు. ఐటీడీఓ ఉన్నత అధికారులు. సిబిఎం ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ చిక్కుడు అనురాధ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు..

# విలేఖరి ఇంటిపై అర్ధరాత్రి రౌడీషీటర్ కందూరి నవీన్ కుమార్ దాడి

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



శిరివెళ్ల. శిరివెళ్ల మెయిన్ బజార్లో కిరాణం అంగడి పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్న విలేఖరి ఇంటిపై దాడి చేసిన రౌడీషీటర్ శుక్రవారం అర్ధరాత్రి 11:30 నిమిషాల వ్యవధిలో అందరూ పడుకున్న సమయం చూసి మద్యం సేవించి మద్యం మత్తులో వీరంగం చేస్తూ కందూరి నవీన్( రౌడీ షీటర్) మరో ఇద్దరు వ్యక్తులు కలిసి ఇంటి ముందు నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేశారు అంతేకాక విలేఖరి అయినటువంటి మంచి కంటి దినేష్ వాళ్ల అమ్మ మంచి కంటి జయలక్ష్మి హోటల్ జీవనం కొనసాగిస్తూ ఉంది ఇంటి ముందర ఉన్న హోటల్ టేబుల్ లను ధ్వంసం చేశారు మొత్తం ఒక లక్ష 30 వేల విలువగల వస్తువులను ధ్వంసం చేశారు విషయం తెలుసుకున్న మంచి కంటి దినేష్ అర్ధరాత్రి శిరివెళ్ల పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేశాడు ఇతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ వారికి విజ్ఞప్తి చేశారు గతంలో కూడా ఇతను పై చాలా కేసులు ఉన్నాయి ఇలాగే ఆర్యవైశ్యులను గతంలో మద్యం సేవించి దుర్భాషలాడుతూ ఉండేవాడు ఆర్యవైశ్యులంతా కలిసి పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పుడు ఎస్సై పీరయ్య గారు మందలించి ఒక నెల రోజులు గ్రామ బహిష్కరణ చేసినారు 30 రోజులు వ్యవధి పూర్తి కావడంతో మళ్లీ శిరివెళ్ల లో అడుగుపెట్టిన రౌడీ షీటర్ నవీన్ అడుగుపెట్టిన మొదటి రోజే దినేష్ ఇంటిపై దాడి చేశాడు.

# యుద్ధ ప్రాంతంలో చిక్కుకున్న వారికి హెల్ప్ సెంటర్లు



**రాయచోటి, మే 10: (ఉదయం ప్రతినిధి)**

కాశ్మీర్ యుద్ధ ప్రాంతాల్లో చిక్కుకున్న అన్నమయ్య జిల్లా వాసుల క్షేమానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి చొరవ. తీసుకొని హెల్ప్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. యుద్ధ ప్రాంతాలలో చిక్కుకున్న అన్నమయ్య జిల్లా వాసును తరలించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఏర్పాట్లు.విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులను క్షేమంగా తీసుకొచ్చేందుకు వివరాలు సేకరణ చేస్తున్నట్లు వివరించారు. రాయచోటి టీడీపీ కార్యాలయంను సంప్రదించాలని కుటుంబ సభ్యులకు మంత్రి పిలుపు. నిచ్చారు.

కాశ్మీర్ మరియు పరిసర యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న అన్నమయ్య జిల్లా వాసులు ముఖ్యంగా విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగుల క్షేమం కోసం రాష్ట్ర మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అత్యవసర చర్యలు ప్రారంభించారు.రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో మరియు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ, అక్కడ చిక్కుకున్న మా జిల్లా వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారి స్వగృహాలకు సురక్షితంగా రప్పించేందుకు యుద్ధ ప్రాధాన్యతతో ప్రయత్నిస్తున్నారు.వారి కుటుంబ సభ్యులు, బంధువులు రాయచోటి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సంప్రదించి, తమ బాధితుల వివరాలను (పేరు, వయసు, ఉద్యోగం/విద్య, ఫోన్ నంబర్, కాశ్మీర్‌లో ఉన్న స్థలం) అందించగలరు. వీలైనంత త్వరగా సహాయం అందించేందుకు,విపత్కర పరిస్థితుల్లో ఏ ఒక్కరినీ అలా వదిలిపెట్టేది లేదని, ప్రభుత్వ సహాయంతో ప్రతి ఒక్కరినీ సురక్షితంగా ఇంటికి రప్పించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి తెలిపారు.దయచేసి ఈ సమాచారాన్ని అవసరమైన వారిని కార్యాలయాన్ని సంప్రదించేలా చేయగలరు. 99 85 87 93 99 , 70 13 95 66 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేస్తే తగిన సంరక్షణ చర్యలను చేపట్టే చర్యలు గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు విశేష కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం చిన్నమండెం మండలం బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.గతంలో పేదలకు సంక్షేమ పథకాలు అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన పేదలను గుర్తించి వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలో అర్హులకు నూతన పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను పేదలందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను మంత్రివర్యులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. దీంతో బాధితులు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సరిహద్దుల్లో మురళీ నాయిక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలు దేశానికే కాక రాష్ట్ర ప్రజలందరికీ స్ఫూర్తిదాయకమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.దేశ రక్షణలో భాగంగా జరిగిన పోరాటంలో రాష్ట్రానికి చెందిన వీరజవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారని ఆయన ఆత్మకు శాంతి కలగాలని మంత్రివర్యులు ఆకాంక్షించారు. మురళీ నాయిక్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన యువ జవాను మురళీ నాయక్ పేరు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని దేశ రక్షణలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమకు యావత్ దేశం గర్విస్తోందన్నారు. జవాన్ల త్యాగాల వల్లే మనం సురక్షితంగా జీవించగలుగుతున్నామని మంత్రివర్యులు పేర్కొన్నారు.రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం చిన్నమండెం మండలం, పడమటికోన కమ్మపల్లికు చెందిన టిడిపి నాయకులు మల్లికార్జున గారి కోడలు హర్షప్రియ మృతి చెందడంతో ఆమె భౌతిక కాయానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు రైతు కార్యదర్శి వెంకటేష్, పలుగురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జేఏసీ ఏర్పాటు సమావేశాన్ని జయప్రదం చేయండి

## విద్యా, ఉద్యోగం, ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యమే జేఏసీ లక్ష్యం.




నేడు బీసీ సాధికారత భవన్, కోఠి, హైదరాబాదు నందు విశ్వకర్మ జేఏసీ ఏర్పాటు సమావేశం నిర్వహిస్తున్నట్లు జేఏసీ ముఖ్య నేతలు రాయబండి పాండురంగా చారి, ఎస్బిఎన్ చారి, తొవిటి సదానంద చారి, రుద్రోజ పురుషోత్తం చారి, మారోజు సోమాచారి, పూసల శ్రీకాంతాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విశ్వకర్మలకు అనేక సంఘాలు ఉన్నప్పటికీ వారికి దశ దిశ చూపించడానికి ఒక జేఏసీ అవసరమని అందుకు, నేడు జరుగుతున్న ఈ సమావేశానికి విశ్వకర్మలందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ జేఏసీ ని ఏర్పాటు చేయడంలో విశ్వకర్మలు రాష్ట్రంలో ప్రధాన పాత్రను పోషించడమే లక్ష దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు. రానున్న సార్వత్రిక, కార్పొరేటర్ ఎన్నికలలో విశ్వకర్మలకు అధిక ప్రాధాన్యం ఆయా పార్టీలు కల్పించాలని కోరారు. అత్యధికంగా విశ్వకర్మలను గెలిపించుకొనుటకు విశ్వకర్మ జేఏసీ పాటుపడుతుందని, విశ్వకర్మలలో ఉన్న యువ రక్తాన్ని ఈనాటి సమాజానికి పరిచయం చేయాలన్న ఉద్దేశంతోనే జెఏసి గా ఏర్పడి తమకు కల్పించిన హక్కులను ప్రభుత్వం ద్వారా నెరవేర్చు కోవడానికి జేఏసీ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 33 జిల్లాల నుంచి విశ్వకర్మ కవులు, కళాకారులు, సాహిత్యవేత్తలు, మేధావులు, రాజకీయవేత్తలు, డాక్టర్లు లాయర్లు జర్నలిస్టులు పాల్గొంటున్నారని తెలిపారు.

# విజ్ఞాన విహార యాత్ర

## బద్వేలు ఆర్టీసీ డిపో మేనేజర్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, విజ్ఞాన విహార యాత్రబద్వేల్ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు నడుపుతుందని విద్యాసంస్థలు, ప్రజలు, విద్యార్థులు,భక్తులు సద్వినియో గం చేసుకోవాలని బద్వేలు డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు.ఆయ న పోరుమామిళ్ళలోని ఆర్టీసీబస్టాం డ్ ను పరిశీలించారు.ఈసందర్భం గా ఆయన మీడియా తో మాట్లా డుతూబద్వేల్ డిపో నుండి ఈనెల 18 వ తేది ఆదివారము ఉదయం 06.59 నిమిషములకు శ్రీహరికోట శ్రీశాట్-1బి రాకెట్ ద్వారాపీఎస్-ఎల్ వి -సి61 ఉపగ్రహాన్నినండీ రాకెట్ ప్రయోగించనున్నారు.దీన్నిసందర్భిం చుటకు 17 రాత్రి10 గంటలకి ఎక్స్ ప్రెస్ నునడుపుతున్నామనిఒక్కొక్క రికి టికెట్ ధర బద్వేల్ నుండి.800 రూపాయలు ఉందన్నారు.ఉదయం 6.59 గంట లకు రాకెట్ లాంచింగ్ చూసిన తరువాత పరిసర ప్రాంతాలైన. సూళ్ళూరు పేట అమ్మవారి గుడి (చెంగాలమ్మ గుడి),పులిఖాట్ సర స్సు.నేలపట్టుపక్షుల నివాసక్షేత్రం, పెంచలకోనకూడాచూపుతామన్నారు.ఇస్రో స్లాట్ బుకింగ్ కొరకువిద్యా సంస్థలనుండిరిజిస్ట్రేషన్ విద్యార్థుల ఆన్లైన్ రిజి స్ట్రేషన్ కొరకుమీవి ద్యాసంస్థనుండివచ్చేవారివిద్యార్థిని,విద్యార్థి,టీచర్లు/లెక్చరర్లు/హెడ్మాస్టర్లు, విద్యాసం స్థల కరస్పాండెంట్లు ఆధార్ కార్డులుజీరాక్స్ మాకుఇవ్వా లని కోరారు.

అదేవిధంగాపెంచలకోన స్వయంభు శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవములను పురస్క రించుకుని10వతేదిశనివారంనుండి 12 వతేదిసోమవారం వరకు గంట గంటకు బద్వేలునుండిప్రత్యేకబస్సు లు పెంచలకోనకు నడుపబడుతా యన్నారు. అదేవిధంగాఈనెల17తేదీశుక్రవారం రాత్రి 8 గంటలకు బయలు దేరి వివిధప్రదేశాలుచూసుకొనిమైసూరు ప్యాలెస్ విహార యాత్ర బస్సును నడుపుతున్నామని 19వతేది ఆది వారం ఉదయం బద్వేలకు చేరుతుందన్నారు. ఇందులోబృందావన్ గార్డె న్స్ (మ్యూజికల్ లైట్ షో),చామరా జేంద్ర జూలాజికల్ పార్క్,శాండ్ మ్యూజియం,మహారాజా ప్యాలెస్, సెలెబ్రిటీవక్స్,మ్యూజియం,లుచూపడుతుందన్నారు.ఇందులోఒక్కొక్క రికి 1800 రూపాయల టికెట్ చెల్లించాలని కోరారు.ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,వివరాలకు మరిన్ని వివరాలకు 9959225779 సంప్ర దించాలని కోరారు.

# విద్యార్థులను సన్మానించిన మాజీ మంత్రి



**ఉదయం న్యూస్ వనపర్తి**

SSC పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన శ్రీరంగాపురం మండల కేంద్రానికి చెందిన ఎండి ఇమ్రాన్ ఆజాం 543 మార్కులు సాధించి మండల టాపర్గా నిలవడం జరిగినది. ఈ విద్యార్థి శ్రీరంగాపూర్ మండల్ కో ఆప్షన్ నెంబర్ ఎండి ఆరిఫ్ కుమారుడు ఈ విషయం తెలియడంతో రాష్ట్ర వ్యవసాయ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన నివాసంలో శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించడం జరిగినది భవిష్యత్తులో మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. SSC పరీక్ష ఫలితాల్లో పెద్దగూడెం గ్రామానికి చెందిన వికలాంగుడు టి మన్యం వారి కుమారుడు టి రాకేష్ కడుకుంట్ల గురుకుల పాఠశాలలో చదివి 550 మార్కులు సాధించి టాపర్ గా నిలవడంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శాలువాతో సత్కరించడం జరిగినది మాజీ మంత్రి వెంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ,వనపర్తి పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, వనపర్తి మండలం అధ్యక్షులు మాణిక్యం, పెబ్బేర్ మండలం అధ్యక్షులు వనం రాములు, పట్టణ మైనార్టీ పార్టీ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము ఏకే పాషా తదితరులు పాల్గొన్నారు.

# MP డా మల్లురవి వ్యక్తిగత సహాయకుడి కూతురి వివాహానికి హాజరైన MP డా. మల్లురవి , ఎమ్మెల్యే మేఘారెడ్డి



**ఉదయం న్యూస్ వనపర్తి.**

బిలివనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామంలో నిర్వహించిన నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి వ్యక్తిగత సహాయకుడు రమేష్ బహుదూర్ కూతురు వివాహానికి.
శుక్రవారం రాత్రి %వీూ% తో పాటు వనపర్తి శాసనసభ్యులు
తూడి మేఘారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# శ్రీముఖికి ముక్కంటి ప్రసాదాలు



**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి మే 10**

సినీ నటి యాంకర్ శ్రీముఖి జన్మదినం సందర్భంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో తిరుపతి విమానాశ్రయంలో శ్రీముఖి అభిమానులు షేక్ రిజ్వాన్ షేక్ షోహన్ ఆమెను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ ముఖి కు శ్రీకాళహస్తీశ్వరాలయ స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు

# వనపర్తి జిల్లావనపర్తి పట్టణంలోనికోట మైసమ్మవేడుకలు నిర్వహిస్తున్నటువంటిగంజి హమాలీలకు15000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన రావుల చంద్రశేఖర్ రెడ్డి

## లోకకళ్యాణం కోసం గ్రామదేవతలు వెలిశారు.



గ్రామ దేవతల పండుగలు సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి. కోట మశమ్మ పండుగకు గుంజి బజారు హమాలీలకు రావుల ఆర్థిక సహకారం. కోట మశమ్మ దేవత పండుగ ప్రతి సంవత్సరం హమాలీలు నిర్వహించుకోవడం అనవాయితీ.ఈ సందర్భంగా హమాలీ సోదరులు రావుల చంద్రశేఖరరెడ్డి గారి సహకారం కోరగా స్పందించిన రావుల చంద్రశేఖరరెడ్డి గారు కోట మశమ్మ పండుగ నిర్వహించుకోవడానికి 15000రూపాయలు జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ద్వారా అందించారు. ఈ సందర్భంగా రావుల.చంద్రశేఖర్ రెడ్డి ఫోన్ ద్వారా హమాలీ సోదరులతో మాట్లాడుతూ మొదటి నుండి కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామని రాబోవు రోజుల్లో కూడా తన సహకారం ఉంటుందని తెలిపారు.ఐకమత్యంతో పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బజారు హమాలీ సంఘం అధ్యక్షుడు ఆడమ్.చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి ఎం.విష్ణు,శివ, లక్ష్మయ్య,రాజు,రాములు,రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరు పొద్దుటూరు ఎమ్మెల్యేలను కలిసి సత్కరించిన డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ని ప్రొద్దుటూరు నందలి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి పూలమాలతో సత్కరించిన కడప జిల్లా డీసీసీబీ బ్యాంకు నూతన చైర్మన్ గ ఎన్నికైన అట్లూరు కి చెందిన టీడీపీ నాయకులు సూర్య నారాయణ రెడ్డి అలాగే శనివారం ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డిని సూర్యనారాయణ రెడ్డి కలిసి సత్కరించారు బి

# భూభౌతిక పరీక్షల తరువాతే ముందుకు..

**హైదరాబాద్:** భూభౌతిక పరీక్షల ఫలితాలు వచ్చిన తరువాతే శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్సెల్బీసీ) సొరంగం నిర్మాణం విషయంలో ముందుకెళ్లాలని నిపుణుల ఉప కమిటీ సూచించింది. ఎస్సెల్బీసీపై రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో జాతీయ సంస్థలతో నిపుణుల కమిటీని ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. ఆ కమిటీ భూ భౌతిక స్ట్రాటా, ఇతర అంశాలపై అధ్యయనానికి ఉప కమిటీని ఏర్పాటు చేసింది. ఇప్పటికే ఓ సారి సమావేశమైన ఉపకమిటీ తాజాగా శుక్రవారం హైదరాబాద్‌లోని జలసౌధలో కన్వీనర్, నల్గొండ సీఈ అజయ్‌కుమార్ అధ్యక్షతన మరోసారి భేటీ అయింది. నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఈఎన్సీ అనిల్‌కుమార్, రాక్ మెకానిక్ నిపుణుడు నైతాని, సొరంగాల తవ్వకాల్లో నిపుణుడు మోరె రాములు, జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ (ఎన్జీఆర్ఐ) తదితర సంస్థల ప్రతినిధులు ప్రత్యక్షంగా, బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ నుంచి కల్నల్ పరీక్షిత్ మెహ్రా ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు.

# సర్వే విభాగం బలోపేతానికి చర్యలు

హైదరాబాద్: రైతులకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా రాష్ట్రంలో సర్వే, భూ దస్త్రాల నిర్వహణ శాఖ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఈ శాఖపై మంత్రి సమీక్ష నిర్వహించి మాట్లాడారు. 'భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు సర్వే మ్యాపులను జత చేయడం తప్పనిసరి చేశాం. సర్వేకు సంబంధించి ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 420 మంది సర్వేయర్లు సరిపోరు. అదనంగా సిబ్బంది అవసరం. దీనికోసం లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించాలని నిర్ణయించాం. ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టులను భర్తీ చేస్తాం. ఎంపికకు ఈ నెల 17 వరకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తాం' అని పేర్కొన్నారు. ఇవీ అర్హతలు..: 'లైసెన్స్‌డ్ సర్వేయర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు గణితం ఒక సబ్జెక్ట్‌గా, ఇంటర్ అర్హత ఉండి కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి.

## ఇండియా-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు..

తెలంగాణ: పహల్గాం దాడికి ప్రతిస్పందనగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టటం, ఆ తర్వాత పాక్ డ్రోన్ల దాడితో సరిహద్దుల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు సరికొత్త దందాకు తెరలేపారు. విరాళాల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు. ఆర్మీ అధికారులమని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇలాంటి నకిలీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విరాళాలు పంపే ముందు నిజానిజాలు తెలుసుకోవాలని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ సూచించారు.

భారత్- పాకిస్తాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్' చేపట్టగా.. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. దీనికి ప్రతిస్పందనగా.. పాకిస్తాన్ భారత భూభాగంలోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు,డ్రోన్లతో దాడులకు ప్రయత్నించింది. అయితే భారత భద్రతా దళాలు పాకిస్తాన్ ప్రయత్నాలను సమర్థవంతంగా



తిప్పికొట్టాయి. ఈ పరిణామాల నేపథ్యంలో రెండు దేశాల మధ్య తీవ్రమైన ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

అయితే భారత్-పాకిస్తాన్ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్తతలను సైబర్ నేరగాళ్లు సొమ్ము చేసుకునేందుకు సిద్ధమయ్యారు. ప్రజల భయాందోళనలను ఆసరాగా చేసుకుని కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ, వీసీ సజ్జనార్ శుక్రవారం 'ఎక్స్' వేదికగా ప్రజలను అప్రమత్తం చేశారు.

సరిహద్దుల్లోని ఉద్రిక్త పరిస్థితులను వివరిస్తూ చేస్తూ, సైబర్ నేరగాళ్లు ఆర్మీ అధికారులమని నమ్మబలుకుతూ విరాళాలు అడుగుతున్నారని సజ్జనార్ తెలిపారు. ఇలాంటి నకిలీ ఆర్మీ అధికారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి విరాళాల సందేశాలను గుడ్డిగా నమ్మి డబ్బులు పంపవద్దని ఆయన సూచించారు.

కేంద్ర ప్రభుత్వానికి చెందిన సైబర్ దోస్త్ విడుదల చేసిన ఒక ఫోటోను సజ్జనార్ షేర్ చేశారు. ఆ ఫోటోలో, కేంద్ర బలగాల పేరుతో కొందరు మోసగాళ్లు నకిలీ విరాళాలు సేకరిస్తున్నారని హెచ్చరించారు. ఎవరైనా విరాళం అడిగితే, నిజమైనదేనా అని పూర్తిగా విచారించుకోవాలని సూచించారు.

సైబర్ నేరాల పట్ల ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేస్తున్న నిరంతర కృషిని పలువురు ప్రశంసిస్తున్నారు. ఉద్రిక్త పరిస్థితుల్లోనూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్న ఆయన ప్రయత్నం అభినందనీయమని కొనియాడుతున్నారు.

## ఉద్యోగంలో చేరిన తొలిరోజే..

హైదరాబాద్: ఉద్యోగంలో చేరిన తొలిరోజే ఓ యువకుడు సంస్థకు టోపీ పెట్టాడు. బేగంపేటలోని జెప్టో కార్యాలయంలో స్టోర్‌ప్యాకర్ గా చేరిన యువకుడు గుట్టు చప్పుడు కాకుండా రెండు ఐఫోన్‌లు కొట్టేశాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. సీసీటీవీ పరిశీలించిన స్టోర్ యాజమాన్యం చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

'నమ్మినానపోస్తే పుచ్చి బూరలైనట్లుంది' మనోడి కథ. పాపం ఉపాధి లేదని ఉద్యోగం ఇస్తే.. అన్నం పెట్టాలనుకున్న సంస్థకే సున్నం పెట్టేందుకు ప్రయత్నించాడు. కొలువులో చేరిన తొలిరోజే తన 'చేతి'వాటం చూపించాడు. గుట్టు చప్పుడు కాకుండా సైలెంట్‌గా పని కానిచ్చేశాడు. లక్షల విలువైన రెండు యాపిల్ ఐఫోన్లు కొట్టేశాడు. హైదరాబాద్ బేగంపేటలోని ఓ ప్రముఖ ఆన్‌లైన్ నిత్యావసరాల సంస్థ కార్యాలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్టోర్‌ప్యాకర్‌గా విధుల్లోకి చేరిన మరుక్షణమే రెండు విలువైన ఐఫోన్‌లను కొట్టేశాడు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ ప్రాంతానికి చెందిన గౌతమ్ అంకిత్ ఈ నెల 3న బేగంపేటలోని ఎఫ్‌డీఆర్ఆర్‌డీ టవర్స్‌లో ఉన్న జెప్టో కార్యాలయంలో స్టోర్‌ప్యాకర్‌గా విధుల్లో చేరాడు. కార్యాలయాన్ని ఒకసారి పరిశీలిస్తానని చెప్పి లోపలికి వెళ్లిన అతడు.. అక్కడ స్టోర్ చేసి పెట్టిన రెండు ఖరీదైన ఐఫోన్‌లను చాకచక్యంగా కొట్టేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయిన గౌతమ్.. తిరిగి విధులకు రాలేదు. కొద్దిసేపటి తర్వాత స్టోర్‌లో నిర్వహించిన ఆడిట్‌లో రెండు ఐఫోన్‌లు కనిపించకపోవడంతో నిర్వాహకులు అప్రమత్తమయ్యారు. వెంటనే సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. అందులో గౌతమ్ అంకిత్ ఆ సెల్‌ఫోన్‌లను దొంగిలించడం స్పష్టంగా కనిపించింది. దీంతో వెంటనే వారు బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేస నమోదు చేసుకున్న పోలీసులు గౌతమ్ అంకిత్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద ఉన్న రెండు ఐఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

కాగా, ఇటీవల హైదరాబాద్ నగరంలో ఇలాంటి చోరీలు పెరిగిపోతున్నాయి. ఉద్యోగం కోసం వచ్చిన వారు నమ్మకాన్ని వమ్ము చేస్తూ ఇలాంటి నేరాలకు పాల్పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని రోజుల క్రితం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా చేరిన మహిళ రోగుల వద్ద నుంచి నగలు, డబ్బులు దొంగిలించిన ఘటన మరవకముందే ఈ కొత్త ఉదంతం వెలుగులోకి రావడం గమనార్హం. ఉద్యోగం పేరుతో మోసాలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# గిరిజనులు రేవంత్ సర్కార్ తీపి కబురు..

**అవకాడో, వెదురు, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, అంజీర్ వంటి లాభదాయకమైన పంటల సాగు, ప్రకృతి వ్యవసాయంపై గిరిజనులకు అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. ఐటీడీఏ ప్రాజెక్టు, విద్యుత్, ఉద్యానవన శాఖల అధికారులు ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని భట్టి విక్రమార్క తెలిపారు.**



తెలంగాణ: గిరిజనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభవార్త తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూ.12,600 కోట్లతో 'ఇందిరా సౌరగిరి జలవికాస పథకం' ప్రారంభించనుందని అన్నారు. ఈ నెల 18న నాగర్‌కర్నూల్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ఐదేళ్లలో 2.10 లక్షల మంది గిరిజన రైతులకు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించటమే ఈ పథకం లక్ష్యమన్నారు.

తెలంగాణ సర్కార్ గిరిజనులకు గుడ్‌న్యూస్ చెప్పింది. వారి కోసం కొత్త పథకం ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న 'ఇందిరా సౌరగిరి జలవికాస పథకం' గిరిజనుల ఆర్థిక స్వావలంబనకు గొప్ప అవకాశమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 18న ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని వెల్లడించారు. సచివాలయంలో గురువారం ఈ పథకంపై జరిగిన సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. గిరిజనులకు ఆర్‌వోఎఫ్ఆర్ చట్టం కింద కేటాయించిన భూములను పూర్తిస్థాయిలో సాగులోకి తెచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని తెలిపారు.

ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.12,600 కోట్లు కేటాయించిందని భట్టి వెల్లడించారు. రాబోయే ఐదేళ్లలో 2.10 లక్షల మంది రైతులకు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. పోడు భూములను సాగు చేయడానికి ఇంత భారీ మొత్తంలో నిధులు కేటాయించిన రాష్ట్రం భారతదేశంలో మరేదీ లేదని ఆయన అన్నారు. ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లో జల వనరుల కోసం జియోలాజికల్ సర్వేలు, బోర్లు వేయడం, సోలార్ పంపుసెట్లు అమర్చడం, ప్లాంటేషన్, డ్రిప్ ఇరిగేషన్ వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అవకాడో, వెదురు, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, అంజీర్ వంటి లాభదాయకమైన పంటల సాగు, ప్రకృతి వ్యవసాయంపై గిరిజనులకు అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. ఐటీడీఏ ప్రాజెక్టు, విద్యుత్, ఉద్యానవన శాఖల అధికారులు ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని భట్టి విక్రమార్క తెలిపారు.

ఈ సమీక్షా సమావేశంలో ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, డిప్యూటీ సీఎం ప్రత్యేక కార్యదర్శి కృష్ణ భాస్కర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ పథకం ద్వారా గిరిజన రైతుల సాగునీటి సమస్య పరిష్కారం అవ్వడమే కాక.. వారి ఆర్థిక స్థితిగతులు కూడా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

## హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు జరిగేనా..?





తెలంగాణ: భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో తెలంగాణలో జరగనున్న మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ సందిగ్ధంలో పడింది. ఇప్పటికే 109 దేశాల నుంచి అందాల భామలు నగరానికి చేరుకున్నప్పటికీ.. మరికొందరు కూడా నగరానికి రావాల్సి ఉంది. అయితే విమాన సర్వీసుల్లో అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉంది. ఇక వారికి భద్రత కల్పించటం తెలంగాణ పోలీసులకు పెద్ద సవాలుగా మారింది. దీంతో కేంద్రం సూచనల మేరకు నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సింధూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో భారత బలగాలు పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేశాయి. దీనికి ప్రతిస్పందనగా.. పాకిస్తాన్ భారత భూభాగంలోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్లతో దాడులకు ప్రయత్నించింది. భారత భద్రతా దళాలు పాకిస్తాన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టాయి. అంతేకాకుండా, పాకిస్తాన్ వైమానిక రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని ఎదురు దాడులు చేశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య తీవ్రమైన ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సరిహద్దు ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేశారు. అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.

ఇదిలా ఉండగా.. తెలంగాణలో 72వ మిస్ వరల్డ్-2025 పోటీలు మొట్టమొదటిసారిగా జరుగుతున్నాయి. ఈ పోటీలు భారతదేశానికి, అలాగే తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకురానున్నాయి. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మే10న ప్రారంభం కానుండగా.. గురువారం సాయంత్రం వరకు 109 దేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీదారులు, నిర్వాహక బృందం, సిబ్బంది హైదరాబాద్ చేరుకున్నారు. భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇప్పుడు మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ సందిగ్ధంలో పడింది. విమాన సర్వీసుల మార్పులు, రద్దుల ప్రభావం పోటీలపై ఉండనుంది.

116 దేశాల నుండి వచ్చే అందాల పోటీదారులకు, స్పాన్సర్లకు, అంతర్జాతీయ మీడియాకు పూర్తి స్థాయి భద్రత కల్పించడం అతిపెద్ద సవాలుగా మారింది. ముఖ్యంగా హైదరాబాద్‌లోని వ్యూహాత్మక ప్రదేశాలు, సాధారణ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, వీరికి కూడా రక్షణ కల్పించాల్సి ఉంటుంది. మూడు వారాల పాటు ఇంత పెద్ద సంఖ్యలో అంతర్జాతీయ అతిథులకు భద్రత కల్పించడం పోలీసు యంత్రాంగానికి పెనుభారంగా మారవచ్చు. షెడ్యూల్ ప్రకారం పోటీదారులు నాగార్జునసాగర్, చార్మినార్, వరంగల్, యాదగిరిగుట్ట వంటి సుదూర ప్రాంతాల్లో పర్యటించాల్సి ఉంది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈ ప్రాంతాల్లో వారికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయటం కష్టమైన పని నిపుణులు అంటున్నారు. భారత్-పాక్ ఉద్రిక్తతల కారణంగా విమాన మార్గాలు మారే లేదా సర్వీసులు రద్దయ్యే అవకాశం ఉంది. ఇది మిస్ వరల్డ్ పోటీదారుల రాకపోకలపై ప్రభావం చూపవచ్చు. కొందరు మధ్యలో చేరుకునేలా ఏర్పాట్లు చేసుకున్నప్పటికీ.. హఠాత్తుగా ఏర్పడే అంతరాయాల వల్ల షెడ్యూల్‌లో మార్పులు చేయాల్సి రావచ్చు. పాకిస్థాన్‌లోని అమెరికా పౌరుల విషయంలో ట్రంప్ చేసిన సూచనల నేపథ్యంలో.. ఇతర దేశాలు కూడా తమ పౌరుల భద్రత గురించి ఆందోళన చెందుతున్నాయి. ఇది మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌పై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది.

తెలంగాణ ప్రభుత్వం భద్రతా చర్యలు చేపట్టినప్పటికీ.. హైదరాబాద్‌లోని కీలక సంస్థలు, ప్రజల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. మూడు వారాల పాటు పూర్తి భద్రత కల్పించడం సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో పోటీల కొనసాగింపుపై కేంద్రం సూచనల మేరకు నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

## మాట నిలబెట్టుకున్న కలెక్టరమ్మ..



నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన మాట నిలబెట్టుకున్నారు. పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన మడుగులపల్లి కేజీబీవీ విద్యార్థిని పుట్ల ప్రసన్నకు ఉచిత విమాన టికెట్ అందించారు. 600 మార్కులకు 563 సాధించిన ప్రసన్న మే 17న తొలిసారిగా విమానంలో విశాఖపట్నం వెళ్లనుంది. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు కలెక్టర్ ఈ మేరకు ప్రోత్సహకాన్ని ప్రకటించారు. నల్గొండ జిల్లాకు చెందిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయానికి విద్యార్థిని తొలిసారిగా విమానం ఎక్కనుంది. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు, పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు పదో తరగతి పరీక్షల ముందు జిల్లా ఇలా త్రిపాఠి కేజీబీవీ విద్యార్థినులకు ఓ హామీ ఇచ్చారు. టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిని తన సొంత ఖర్చులతో విమానంలో పంపిస్తానని ప్రకటించారు. ఇచ్చిన హామీ మేరకు ఇటీవల విడుదలైన టెన్త్ పరీక్షా ఫలితాల్లో సత్తా చాటిన మడుగులపల్లికి చెందిన పుట్ల ప్రసన్న అనే విద్యార్థినికి విమాన టికెట్ అందించారు.

మే 17న విద్యార్థిని తొలిసారిగా విమానం ఎక్కి విశాఖపట్నం వెళ్లనుంది. అక్కడ మూడు రోజుల పాటు గడపనుంది. కాగా, ప్రసన్న 600 మార్కులకు గాను 563 మార్కులు సాధించి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్నను అభినందించారు. టెన్త్ పరీక్షలకు ముందు కనగల్‌లోని పాఠశాలను సందర్శించి నప్పుడు కలెక్టర్ ఈ హామీ ఇచ్చారు. కేజీబీవీల్లో చదివే విద్యార్థినులను ప్రోత్సహించడానికి పరీక్షలో ఎక్కువ మార్కులు సాధించిన వారికి విమాన టికెట్ ఫ్రీగా స్పాన్సర్ ఇస్తానని హామీ ఇచ్చారు.

ఈ మేరకు ప్రసన్నతో పాటు మడుగులపల్లి ప్రత్యేక అధికారి కె. సునీత కూడా విశాఖ వెళ్లనున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నీ కలెక్టరే స్వయంగా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.. పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడం చాలా ముఖ్యమని అన్నారు.

దీనివల్ల మిగతా విద్యార్థులు కూడా కష్టపడి చదవడానికి ప్రేరణ పొందుతారని చెప్పారు. ప్రసన్న చాలా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించిందని అభినందించారు. ప్రసన్నకు విమాన ప్రయాణం ఒక మంచి అనుభూ తిని ఇస్తుందన్నారు. ఇదిలా ఉండగా.. యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంత రావు గురువారం (మే 8) సంస్థాన్ నారాయణపూర్ ఎస్సీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల వార్డెన్‌ను ఘనంగా సన్మానించా రు. ఆ పాఠశాల పదో తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించినం దుకు, 95 శాతం మార్కులు సాధించిన హాస్టల్ విద్యార్థికి మార్గనిర్దేశం చేసినందుకు ఆయనను అభినందించారు.

## కన్నవాళ్లని, కడుపున పుట్టిన వాళ్లను వదిలి విధులకు





తెలంగాణ: ఇప్పటికి కూడా మన దేశంలో సైనికులుగా పనిచేసేందుకు చాలా కుటుంబాలు ఇష్టపడకపోయినా, కొందరు మాత్రం దేశభక్తితో తమ పిల్లలను పంపుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని గొరిట గ్రామంలోని 42 మంది జవాన్లు దేశం కోసం ప్రాణాలర్పించడానికి సిద్ధంగా ఉన్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సెలవులు రద్దు కావడంతో జవాన్లు విధులకు హాజరయ్యేందుకు వెళ్తున్నారు. ఇలాంటి ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా కన్నవాళ్లని, కడుపున పుట్టిన వాళ్లని వదిలి విధి నిర్వహణ కోసం వెళ్తున్నారు. ఈ క్రమంలో ఒక జవాను తన పిల్లలకు వీడ్కోలు పలుకుతున్న దృశ్యం అందరినీ కదిలిస్తోంది. ఇప్పటికి కూడా మన దేశంలో చాలా కుటుంబాలు తమ పిల్లలను ఆర్మీకి పంపాలంటే ఇష్టపడరు. నిత్యం ప్రమాదాలతో చెలగాటం వద్దు అనుకుంటారు. ఉన్నంత కాలం బిడ్డలు తమ కళ్ల ముందే ఉంటే చాలనుకుంటారు. మరి అందరూ అలా ఆలోచిస్తే దేశ భద్రత ఎలా.. ఈ రోజు.. ఈ క్షణం మన ఇంత ప్రశాంతంగా ఉన్నామంటే అందుకు కారణం సరిహద్దులో ఉన్న సైనికులు.. వారిని దేశ రక్షణ విధులకు పంపిన కుటుంబాల త్యాగం. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రస్తుతం దేశంలో ఉద్రిక్త వాతావరణం ఉంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ వల్ల భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తమ బిడ్డలకు వీర తిలకం దిద్ది యుద్ధభూమికి సాగనంపుతున్నారు కొందరు మాతృమూర్తులు. కన్నవాళ్లని, కడుపునపుట్టిన వాళ్లని వదిలి దేశసేవ కోసం విధులకు హాజరవుతున్న ఆర్మీ జవాన్లకు సెల్యూట్ చేస్తున్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం గొరిట గ్రామంలో సుమారు 42 మంది ఆర్మీ జవాన్లున్నారు. వారితో పాటు మండలంలో మరో ఇరవై మంది జవాన్లు ఉన్నారు. వీరంతా దేశంలోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడతో.. గ్రామంలోని ఆర్మీ కుటుంబాల స్పందన తెలుసుకోగా అందరి నోటా ఒకే మాట 'దేశం కోసం దేనికైనా సిద్ధం' అంటున్నారు. వారి కుటుంబ సభ్యులు దేశ రక్షణలో ఉన్నారని గర్వంగా చెబుతున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని కొందరు ప్రస్తుత పరిస్థితి మీద స్పందిస్తూ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గొరిట గ్రామానికి చెందిన మతీన్ కుటుంబం ఇద్దరు ఆర్మీ జవాన్లు ఉన్నారు. అన్నాతమ్ముళ్లు.. ఆర్మీజవాన్లు నదీమొద్దీన్, సమీరోద్దీన్‌లు ఆర్మీ జవాన్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితిపై మతీన్ స్పందిస్తూ.. ముష్కరులకు మద్దతిస్తూ.. ఆశ్రయమిస్తున్న పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పి తీరాల్సిందే. భారత్ పేరు వింటేనే భయపడేలా చేయాలి. మా అన్న, తమ్ముడు ఇద్దరు ఆర్మీ జవాన్లుగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఎప్పటికప్పుడు వారి యోగక్షేమాలు మాకు తెలిజేస్తూనే ఉన్నారు. మమ్మల్ని కన్నవాళ్లకు నేను అండగా ఉంటే.. కోట్లాదిమంది భారతీయులకు రక్షణగా మా అన్న, తమ్ముడున్నారు అంటూ గర్వంగా చెప్పుకొచ్చాడు మతీన్.

## ఇటుకలు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు..

ఇటీవల కాలంలో నిర్మాణ ఖర్చులు భారీగా పెరగడంతో పేదలకు ఇల్లు కట్టడం కష్టంగా మారింది. ఇందిరమ్మ పథకంలో ప్రభుత్వం రూ. 5 లక్షలు మంజూరు చేస్తున్నా.. అది సరిపోదని లబ్ధిదారుల ఆందోళనలు ఉన్నాయి. అయితే వేదాన్ ఇన్‌ఫ్రా టెక్ అనే స్టార్టప్ కంపెనీ షేర్ వెల్ టెక్నాలజీ ఉపయోగించి అల్యూమినియం ఫ్రేమ్ వర్క్, కాంక్రీట్ గోడలతో 15 రోజుల్లోనే 400 ఎస్ఎఫ్‌టీ ఇల్లు నిర్మించింది.

ఒక ఇల్లు నిర్మించడం లేదా ఒకరి వివాహం జరిపించడం అనేవి చాలా కష్టమైన పనులు. రెండింటికీ చాలా ప్రణాళిక, శ్రమ, సమయం, డబ్బు అవసరం. చిన్న చిన్న విషయాల దగ్గర నుండి పెద్ద పెద్ద నిర్ణయాల వరకు ఎన్నో అడ్డంకులు ఎదురవుతాయి. ప్రస్తుతం నిర్మాణ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. దీంతో అనుకున్న బడ్జెట్‌లో ఇల్లు పూర్తి చేయడం చాలా మందికి సవాలుగా మారుతోంది. సిమెంట్, ఇనుము, ఇటుకలు వంటి వాటి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇక తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రూ. 5 లక్షల మంజూరు చేస్తోంది. అయితే ఈ డబ్బులతో ఇంటి నిర్మాణం ఎలా అని చాలా మంది లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వం మంజూరు చేసే రూ. 5 లక్షలతోనే అద్భుతమైన ఇల్లు నిర్మించింది ఓ స్టార్టప్ కంపెనీ. కేవలం ఆరుగురు కార్మికులతో.. 15 రోజుల్లోనే 75 చదరపు గజాల్లో ఇందిరమ్మ ఇల్లు నిర్మించారు. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా.. తెలంగాణ హౌసింగ్ డిపార్ట్‌మెంట్ పర్యవేక్షణలో ఒక ప్రైవేట్ కంపెనీ ఇది చేసి చూపించింది. ఇప్పటికే నాలుగు మోడల్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన ఈ సంస్థ.. లబ్ధిదారులతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి సిద్ధమవుతోంది. సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు నియోజకవర్గంలోని జిన్నారం ఎంపీడీవో కార్యాలయంలో ఈ ప్రైవేట్ కంపెనీ నిర్మించిన మోడల్ హౌస్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

హౌసింగ్ డిపార్ట్‌మెంట్ అధికారుల పర్యవేక్షణలో.. నాలుగు నియోజకవర్గాల్లో ఈ కంపెనీ నాలుగు మోడల్ ఇళ్లను పూర్తి చేసింది. నాగర్ కర్నూల్, మెదక్ జిల్లాల్లో రెండూ, కామారెడ్డి జిల్లాలో ఒకటి, సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గంలో ఒక మోడల్ హౌస్‌ను ఆయా ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్మించారు. ఆరుగురు కార్మికులు రోజుకు 16 గంటలు పని చేసి ఈ ఇళ్ల నిర్మాణం పూర్తి చేశారు. ఈ ఇళ్ల జీవితకాలం 30 సంవత్సరాలు ఉంటుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో పూర్తయిన ఈ ఇళ్లను త్వరలో మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించ డానికి హౌసింగ్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

అధునాతన షేర్ వెల్ టెక్నాలజీతో హైదరాబాద్‌లోని సనత్ నగర్‌కు చెందిన వేదాన్ ఇన్ ఫ్రా టెక్ కంపెనీ 2018 నుండి అల్యూమినియం ఫ్రేమ్ వర్క్ షీట్‌లను తయారు చేసి నిర్మాణ సంస్థలకు సరఫరా చేస్తోంది. హైదరాబాద్‌లో 30, 40 అంతస్తులతో నిర్మించే హైరైజ్ అపార్ట్‌మెంట్లు, విల్లాలను ఇదే షేర్ వెల్ టెక్నాలజీతో ఇటుకలు లేకుండా అల్యూమినియం ఫ్రేమ్ వర్క్, కాంక్రీట్ గోడలతో నిర్మిస్తున్నారు. ఈ టెక్నాలజీతో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే తక్కువ సమయంలో ఇళ్లు నిర్మించి ఇస్తామని హౌసింగ్ కార్పొరేషన్‌కు కంపెనీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వం అంగీకరించడంతో ఈ ఏడాది మార్చిలో మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న మోడల్ హౌస్‌లలో కొన్నింటి నిర్మాణ బాధ్యతలను ఈ కంపెనీకి అప్పగించిం ది. ఈ క్రమంలో కంపెనీ నాలుగు ఇళ్లను పూర్తి చేసింది. పటాన్ చెరు మోడల్ హౌస్ నిర్మాణం చూసిన పలువురు లబ్ధిదారులు తమకు కూడా అలాంటి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కంపెనీని సంప్రదిస్తున్నారు. మాదారం గ్రామంలో ఏకంగా 20 నుంచి 30 మంది తమ ఇళ్ల నిర్మాణ బాధ్యతలను ఈ కంపెనీకి అప్పగించారు. ఇందిరమ్మ ఇళ్లను 400 ఎస్ఎఫ్‌టీతో ఒక బెడ్‌రూమ్, కిచెన్, హాల్, రెండు బాత్‌రూమ్‌లతో 75 గజాల స్థలం లో నిర్మిస్తున్నారు. 400 ఎస్ఎఫ్‌టీ- 600 ఎస్ఎఫ్‌టీ వరకు నిర్మించుకోవచ్చని అయితే అందుకు కొంత ఎక్కువ ఖర్చు అవుతుందని సంస్థ తెలిపింది. 120 గజాల స్థలంలో 600 ఎస్ఎఫ్‌టీతో ఇంటి నిర్మాణం చేయాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం తాము 400 ఎస్ ఎఫ్‌టీతో మోడల్ హౌస్ నిర్మించామని.. సెల్ఫ్‌లు, సజ్జులు, డాబా మీదకు వెళ్లేందుకు అయ్యే ఖర్చును త్వరలో ఖరారు చేస్తామని చెప్పారు. లబ్ధిదారులు అంగీకరిస్తే వారికి నచ్చిన విధంగా నిర్మించి ఇస్తామని చెబుతున్నారు.



# అందుకే పసుపు రంగు వేశా..

**ఆంధ్రప్రదేశ్:** రాష్ట్రంలోని బీసీ, ఓబీసీ, కాపు మహిళలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో టైలరింగ్ మీద శిక్షణ అందించి.. అనంతరం కుట్టుమిషన్లు అందిస్తున్నారు. అయితే కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో అవినీతి జరుగుతోందంటూ వైసీపీ ఆరోపిస్తోంది. సోషల్ మీడియాలో వైసీపీ శ్రేణులు ఫోటోలు, పోస్టులు పెడుతున్నారు. తాజాగా కుట్టుమిషన్లకు పసుపు రంగు వేశారంటూ సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్ కాగా.. ఏపీ మంత్రి నారా లోకేష్ కౌంటరిచ్చారు.

ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సోషల్ మీడియా వేదికగా వచ్చే వినతులు, విజ్ఞప్తులను వేగంగా పరిష్కరించే నారా లోకేష్.. అదే సోషల్ మీడియాలో వచ్చే విమర్శలకు సైతం అంతే వేగంగా బదులిస్తుంటారు. తాజాగా కూటమి ప్రభుత్వం పంపిణీ చేసిన కుట్టుమిషన్లకు తెలుగుదేశం పార్టీ జెండా రంగు అయిన పసుపురంగు వేశారంటూ సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ విమర్శలకు మంత్రి నారా లోకేష్ కౌంటరిచ్చారు. ఎక్స్ వేదికగా కౌంటరిచ్చారు.

" వైసీపీ కన్ను ఇప్పుడు మహిళలకు అందించే కుట్టుమిషన్లపై పడింది. ఒక రోజు స్కామ్ జరిగింది అంటారు. ఇంకో రోజు ప్రభుత్వ కార్యక్రమానికి పసుపు రంగు అంటారు. అన్నీ ఫేక్ వార్తలే. 2022 నవంబర్‌లో అంటే నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. ఆరోజు అధికారంలో ఉన్న పాలకులు మహిళల బాగోగులు పట్టించుకోకపోతే, నేను స్వయంగా నా జేబులోని డబ్బులు ఖర్చుపెట్టి మంగళగిరి నియోజకవర్గంలో 'స్త్రీ శక్తి' అనే కార్యక్రమం కింద మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించి, స్వయంగా నేను పంపిణీ చేసిన కుట్టుమిషన్లు ఇవి. నా డబ్బులతో ఇచ్చాను కాబట్టి నా పార్టీ రంగుతో ఉన్న మిషన్లు ఇచ్చాను. ఆ ఫోటోను తీసుకుని ఇది ప్రభుత్వ కార్యక్రమం అని... దీనికి పార్టీ రంగులు వేసుకున్నామని ఫేక్ ప్రచారం మొదలు పెట్టారు. ప్రభుత్వ ధనంతో పార్టీ రంగులు వేసుకోడానికి నేను మీ నాయకుడి మాదిరి కక్కుర్తి మనిషిని కాదు. అది వైసీపీ నేతలు గుర్తుంచుకోవాలి. ఇకనైనా పేద మహిళల ఆర్థిక బాగు కోసం అమలు చేస్తున్న కుట్టు మిషన్ల స్కీమ్ గురించి ఫేక్ ప్రచారం ఆపండి." అంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు.

మరోవైపు ఏపీ ప్రభుత్వం బీసీ, ఓబీసీ, కాపు మహిళలకు టైలరింగ్ మీద శిక్షణ అందించడంతో పాటు ట్రైనింగ్ తర్వాత కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమం చేపడుతోంది. అయితే కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో అవినీతి జరుగుతోందని వైసీపీ ఆరోపిస్తోంది. కుట్టుమిషన్ల పంపిణీ తొలి విడతలో రూ.157 కోట్లు అవినీతి జరుగుతోందని వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఇటీవల ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థలను కాదని, కూటమి నేతలు తమకు అనుకూలమైన వారికి విరుద్ధంగా టెండర్లను కట్టబెట్టారని వరుదు కళ్యాణి ఆరోపించారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తున్నారని వరుదు కళ్యాణి ఇటీవల కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

## డ్రైవర్ గారూ మీరు సూపరండీ..

**కృష్ణాజిల్లా:** మృత్యువు అంచు వరకు వెళ్లొస్తే.. చావు నోట్లో తలపెట్టి వస్తే.. అమ్మ బాబోయ్ తలచుకుంటే ఒంట్లో వణుకు పుడుతుంది. ఓ చిన్న పిల్లాడికి అలాంటి పరిస్థితి ఎదురయ్యింది. చావు అంచుల వరకు వెళ్లి.. త్రుటిలో తప్పించుకున్నాడు. జస్ట్ మిస్, సెకన్ల వ్యవధిలో పెద్ద ప్రమాదం తప్పిపోయింది. అది కూడా ఆర్టీసీ అప్రమత్తంగా ఉండటంతో ఈ బుడ్డోడు సురక్షితంగా బయటపడ్డారు.

కృష్ణాజిల్లా కంకిపాడు సినిమా హాలు సెంటర్‌లో రోడ్డు పక్కన షాపులు, ఇళ్లు ఉంటాయి. ఆ రోడ్డులో నుంచే రోజూ బస్సులు కూడా తిరుగుతుంటాయి. అయితే ఓ ఆర్టీసీ బస్సు కంకిపాడు సినిమా హాలు సెంటర్ వైపుగా వచ్చింది.. అదే సమయంలో ఓ బాలుడు రోడ్డుదాటే ప్రయత్నం చేశాడు. బాలుడు ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో డ్రైవర్ షాకయ్యాడు.. వెంటనే సడన్ బ్రేక్ వేసి బస్సును ఆపేశాడు. డ్రైవర్ అప్రమత్తతో రెప్పపాటులో బాలుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ఆర్టీసీ డ్రైవర్ కనుక సమయానికి బ్రేక్ వేయకపోయుంటే పరిస్థితి వేరేగా ఉండేది. సమయస్ఫూర్తితో వ్యవహరించిన డ్రైవర్ సడన్ బ్రేక్ వేసి బాలుడి ప్రాణాలు కాపాడాడు. ఈ ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఆర్టీసీ డ్రైవర్‌ను స్థానికులు అభినందించారు. ఆర్టీసీ డ్రైవర్ అప్రమత్తతతో బాలుడు ప్రమాదం నుంచి బయటపడ్డాడు. ఈ వీడియో చూసిన తర్వాత కచ్చితంగా ఆర్టీసీ డ్రైవర్‌ను మెచ్చుకోవాల్సిందే.. బాలుడు రోడ్డుకు అవతలివైపు నుంచి ఒక్కసారిగా వచ్చేశాడు.. డ్రైవర్ వెంటనే గమనించి అలర్ట్ అయ్యారు. వెంట్రుక వాసిలో అన్నట్లుగా సడన్ బ్రేక్ వేయడంతో పెద్ద ప్రమాదమే తప్పిపోయింది. ఈ వీడియోను గమ నిస్తే.. ఓ వ్యక్తి మరొకరికితో కలిసి రోడ్డు దాటే ప్రయత్నం చేస్తున్న సమయంలో వారి పక్కనే ఉన్న బాలుడు హఠాత్తుగా రోడ్డుకపైకి పరిగెత్తడం కనిపించింది. ఆ వ్యక్తి బాలుడికి బంధువని చెబుతున్నారు.. పిల్లవాడిని ఇలా రోడ్డు దగ్గరకు తీసుకొచ్చి అజాగ్రత్తగా ఉంటే ఎలా అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

## విశాఖపట్నంవారికి పండగే

**విశాఖపట్నం:** ఆంధ్రప్రదేశ్ రోడ్లపై త్వరలో 750 కొత్త విద్యుత్ బస్సులు నడవనున్నాయి. కేంద్రం ఏపీఎస్ ఆర్టీసీకి వీటిని కేటాయించనుంది. విశాఖపట్నం నగరానికి నాలుగు విడతల్లో 200 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. మొదటి విడతలో 50 బస్సులు రానున్నాయి. పాత బస్సుల స్థానంలో 900 డీజిల్ బస్సులను కొనాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ రోడ్లపై కొత్త విద్యుత్ బస్సులు పరుగులు తీయనున్నాయి.. కేంద్రం ఏపీఎస్ ఆర్టీసీకి 750 బస్సుల్ని పంపిస్తుందని తెలిపారు అధికారులు. ఈ బస్సుల్ని ఏపీలోని వివిధ నగరాలకు రానున్నాయి.. విశాఖపట్నం, నెల్లూరు, విజయవాడ, గుంటూరు, కర్నూలు, కాకినాడ, రాజమహేంద్రవరం, కడప, అనంతపురం, తిరుపతి, మంగళగిరికి బస్సుల్ని కేటాయించనున్నట్లు తెలుస్తోంది. అయితే విశాఖపట్నంలో ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు ఆర్టీసీ అధికారులు సిద్ధమవుతున్నారు. నగరానికి నాలుగు విడతల్లో మొత్తం 200 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. మొదటి విడతలో 50 బస్సులు త్వరలో వస్తున్నట్లు చెబుతున్నారు. ఆర్టీసీ ఈ బస్సులను సింహాచలం, గాజువాక, మధురవాడ డిపోల నుంచి నడపాలని నిర్ణయించారు. ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక డిపోలను ఏర్పాటు చేస్తున్నారు. గాజువాక డిపో వెనుక ఐదు ఎకరాల్లో, సింహాచలం డిపో వెనుక నాలుగు ఎకరాల్లో ఈ బస్సుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రెండు డిపోల నుంచి మొదటి విడత ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఈ స్థలాలను పరిశీలించి.. ఈ-గ్యారేజీ నిర్వహణకు, ఛార్జింగ్‌కు ఎంత విద్యుత్ అవసరమో అంచనా వేశారు. ఎంత కెపాసిటీ కలిగిన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలో కూడా నిర్ణయించారు. త్వరలో ఈ రెండు ప్రాంతాలకు విద్యుత్, ట్రాన్స్ఫార్మర్లు, ఛార్జింగ్ పరికరాలు ఏర్పాటు చేస్తామంటున్నారు. రెండో విడతలో మధురవాడ డిపోను ఈ-బస్సుల డిపోగా మారుస్తామంటున్నారు. మొదటి విడతలో వచ్చిన ఈ-బస్సులను గాజువాక, సింహాచలం డిపోల నుంచి నగరంలోని ప్రధాన రహదారుల్లో నడపాలని ఆర్టీసీ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.

## 14మంది పాక్ వాళ్లను చంపిన తెలుగు జవాన్ మురళీనాయక్..



**ఆంధ్రప్రదేశ్:** జమ్మూకశ్మీర్‌లో తెలుగు జవాన్ వీరమరణం పొందాడు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. జమ్మూకశ్మీర్‌లోని లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న తెలుగు జవాన్ మురళీ నాయక్ అమరుడయ్యాడు. మురళీ నాయక్ స్వస్థలం సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలంలోని గడ్డం తాండ పంచాయతీ కళ్లితాండ గ్రామం. మురళీ నాయక్ వీరమరణం చెందిన వార్త ఆయన కుటుంబ సభ్యులకు చేరింది. దీంతో కళ్లితాండలో రోదనలు మిన్నంటాయి. ఒక్కగానొక్క బిడ్డ ఇకలేడనే వార్త విని కన్నతల్లి కన్నీరుమున్నీరు అవుతున్నారు.

మురళీ నాయక్ తండ్రి శ్రీరాం నాయక్ కొన్ని కీలక విషయాలను చెప్పారు. తన కుమారుడు చనిపోయేముందు పాకిస్థాన్ శత్రువులు దేశంలోకి అడుగుపెట్టకుండా అడ్డుకుని వీరమరణం పొందాడని తెలిపారు. 14మంది శత్రువుల్ని కాల్చి చంపినట్లు స్థానికులతో కలిసి వివరించారు. ఆయన మాటల్లోనే.. 'మురళీ నాయక్ రెండేళ్ల క్రితం ఉద్యోగంలో చేరాడు.. 2022 నవంబర్ 8న అగ్నివీర్ రిక్రూట్‌మెంట్‌లో సెలక్ట్ అయ్యాక ఉద్యోగంలో చేరాడు.. నాలుగేళ్లు అగ్రిమెంట్ ఉంది.. మురళీనాయక్ 2026 నవంబర్‌లో ముగిసేది. ఇవాళ ఆర్మీవాళ్లు నా భార్యకు ఫోన్ చేశారు.. ఆమెకు హిందీ అర్థం కాలేదు. అప్పుడు మురళీ గురించి మాట్లాడుతున్నారని నాకు ఫోన్ తీసుకొచ్చి ఇచ్చింది. రాత్రి ఫైరింగ్ జరిగింది.. మురళీనాయక్ చనిపోయారని నాతో చెప్పారు. కాల్పుల జరిగిన సమయంలో 14మందిని మురళీనాయక్ చంపాడని.. వాళ్లను ఎటాక్ చేసిన తర్వాత వెనక్కు తిరిగి వస్తున్నసమయంలో మురళీని ఎటాక్ చేశారనో నాతో ఆర్మీ వాళ్లు అన్నారు. ఇటీవల మురళీనాయక్‌ను ఆర్మీ పంజాబ్ నుంచి జమ్మూ కాశ్మీర్‌కు తీసుకెళ్లింది' అని వివరించారు. 14మంది శత్రువుల్ని మట్టుబెట్టిన తర్వాత అక్కడ ఎవరూ లేరనుకుని వెనుదిరిగిన సమయంలో ఇదంతా జరిగిందని చెబుతున్నారు.

మురళీ నాయక్ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మురళీ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రీ మురళీ నాయక్ వీర మరణాన్ని జాతి మరచిపోదన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. 'ఆపరేషన్ సిందూర్ లో వీర మరణం పొందిన జవాన్ శ్రీ మురళీ నాయక్ గారి త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి వీర మరణం పొందిన భారత జవాన్ శ్రీ మురళీ నాయక్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. శ్రీ సత్యసాయి జిల్లా కల్లి తండాకు చెందిన ఈ యువ జవాన్ దేశ రక్షణకు అంకితమై, సమర భూమిలో అమరులయ్యారు. ఈ వీరుడి తల్లితండ్రులు శ్రీమతి జ్యోతి బాయి గారికి, శ్రీ శ్రీరామ్ నాయక్ గారికి, ఇతర కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వ అన్ని విధాలా ఆ కుటుంబానికి భరోసా ఇస్తుంది' అని ప్రకటన విడుదల చేశారు. మురళీ నాయక్ తల్లిదండ్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్‌లో పరామర్శించారు. దేశ రక్షణలో పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం, కల్లితండాకు చెందిన మురళినాయక్ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీనాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాం నాయక్‌లతో ఫోన్‌లో మాట్లాడి సీఎం వారిని పరామర్శించారు.

మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. 25 ఏళ్ల వయసులోనే దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం తెలిపారు. వీరజవాన్ మురళీ తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిది అయినా.. ధైర్యంగా ఉండాలని ముఖ్యమంత్రి వారిని కోరారు. మురళీ నాయక్ తల్లిదండ్రులకు మంత్రి సవిత రూ.5 లక్షల చెక్కు అందజేశారు. వీరజవాను మురళీ నాయక్ కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫోన్లో పరామర్శించారు. మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాం నాయక్, జ్యోతీబాయి లతో ఫోన్‌లో మాట్లాడారు.. ధైర్యంగా ఉండాలన్నారు.

## ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు..




**ఆంధ్రప్రదేశ్:** భారతదేశం-పాకిస్తాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి సహాయం కోసం ప్రత్యేక నెంబర్లను అందుబాటులో ఉంచింది. మరోవైపు, దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన ఏపీ సైనికుడు మురళి నాయక్‌కు చంద్రబాబు నివాళులర్పించారు. రాష్ట్రంలో భద్రతా చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని సీఎం ఆదేశించారు.

భారతదేశం పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు ప్రజల అవసరం కోసం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఉద్రిక్తతల నేపథ్యంలో ఎలాంటి సమాచారం, సహాయం కావాల్సిన సంప్రదించటం కోసం ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. 9871999430, 011-23387089, 98719 99053 కంట్రోల్ రూమ్ నంబర్లు అందుబాటులో ఉంచారు. అలాగే అదనపు సమాచారం కోసం డిప్యూటీ కమిషనర్ నంబర్ 98719 90081 లేదా లైజన్ ఆఫీసర్ నంబర్ 98183 95787ను సంప్రదించాలని అధికారులు సూచించారు. మరోవైపు ఇండియా పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఢిల్లీలో అధికారులు అప్రమత్తమయ్యారు. భద్రతను కట్టుదిట్టం చేశారు.

ఇండియా పాక్ ఉద్రిక్తతల వేళ.. దేశ రక్షణలో ఏపీకి చెందిన మురళి నాయక్ అనే జవాన్ వీరమరణం పొందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చంద్రబాబు స్పందించారు. శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరమని .. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్‌కు నివాళులు అర్పిస్తున్నట్లు ట్వీట్ చేశారు. మురళి నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని చంద్రబాబు తెలియజేశారు.

మరోవైపు ఆపరేషన్ సిందూర్ తర్వాత ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఉన్నతాధికారులతో అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో భద్రతా చర్యలు, ప్రజలు, సంస్థల రక్షణపైనా, వీఐపీల భద్రతపైనా సమీక్షించారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇంటిలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్హాతో చర్చించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా సూచించారు.

మరోవైపు ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సెక్యూరిటీ విషయంలోనూ పటిష్ట చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు. మరింత పటిష్టంగా భద్రతా చర్యలు ఉండాలని ఇంటలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ అధికారులను ఆదేశించారు. ఇక సెక్యూరిటీ ప్రొటోకాల్స్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అధికారులకు స్పష్టం చేశారు. ప్రోటోకాల్స్ విషయంలో రాజీ వద్దని.. సీఎం జనంలోకి వెళ్లే సమయంలో చేయాల్సిన ప్రత్యేక ఏర్పాట్లు, పాటించాల్సిన నిబంధనలపై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీలను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.

## ఆ పెరుగు ప్యాకెట్ల విషయంలో తప్పుడు ప్రచారం




**ఆంధ్రప్రదేశ్:** హెరిటేజ్ ఫుడ్స్ పెరుగు ప్యాకెట్ల గడువు తేదీ వివాదం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఒడిశాలో గడువు ముగిసిన పెరుగు ప్యాకెట్లు అమ్మిన ఘటనపై హెరిటేజ్ సంస్థ స్పందించింది. కొందరు దుకాణదారులు సరైన నిల్వ పద్ధతులు పాటించకపోవడంతోనే ఈ సమస్య తలెత్తిందని తెలిపింది. వినియోగదారుల భద్రతకు తమ సంస్థ కట్టుబడి ఉందని, తప్పుడు వార్తలను నమ్మవద్దని హెరిటేజ్ కోరింది. అసలు ఈ వివాదం ఎందుకు చెలరేగింది? హెరిటేజ్ సంస్థ దీనిపై ఎలా స్పందించింది?

దేశవ్యాప్తంగా హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. అయితే ఇటీవల ఒడిశాలో హెరిటేజ్ ఫుడ్స్‌కు సంబంధించిన పెరుగు విషయంలో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.. కొందరు తెలుగు రాష్ట్రాల్లో ఈ ఘటన జరిగిందని ప్రచారం చేశారు. డేట్ పూర్తైన పెరుగు ప్యాకెట్లను అమ్ముతున్నారంటూ హెరిటేజ్‌పై విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలో హెరిటేజ్ ఫుడ్స్ స్పందించింది.. తమ సంస్థ ఉత్పత్తుల విషయంలో వినియోగదారుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుంటుందని తెలిపింది.(ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) మార్గదర్శ కాలను ఖచ్చితంగా పాటిస్తామన్నారు. ఒడిశాలోని జయపురంలో గడువు ముగిసిన పెరుగు ప్యాకెట్లు అమ్మిన ఘటనపై ప్రకటన విడుదల చేసింది. ఒడిశాలో కొంతమంది షాపుల నిర్వహకులు పెరుగు ప్యాకెట్ల విషయంలో సరైన నిల్వ పద్ధతులు పాటించకపోవడం వల్లే ఈ సమస్య వచ్చిందని తెలిపింది.

'ఒడిశాలో షాపు నిర్వహిస్తున్న వ్యక్తి పెరుగును నిల్వ ఉంచేందుకు సరైన పద్ధతులు పాటించకపోవడం, గడువు ముగిసిన ఉత్పత్తుల్ని అమ్మడం వల్లే సమస్య వచ్చిందని అధికారులు గుర్తించారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు చెప్పారు. మా హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ తరఫున ఒక బృందం జయపురానికి వెళ్లింది. వినియోగదారుల ఆహార భద్రతను దృష్టిలో ఉంచుకుని మార్కెట్లలో తరచూ తనిఖీలు చేస్తాము. కొందరు కావాలనే నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్నారు.. వాటిని ప్రజలు నమ్మొద్దు. గడువు ముగిసిన లేదా దెబ్బతిన్న ఉత్పత్తులను గమనిస్తే వెంటనే కస్టమర్ కేర్‌కు తెలియజేయాలి. హెరిటేజ్‌కు చెడ్డపేరు తేవాలన్న దురుద్దేశంతో కొందరు కావాలనే తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారు, వాటిని నమ్మొద్దు' అని హెరిటేజ్ సంస్థ తెలిపింది. వినియోగదారుల భద్రతకు తమ సంస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని హెరిటేజ్ ఫుడ్స్ తెలిపింది.



## తిరుమలలో ఎన్నాళ్లకెన్నాళ్లకు..

**తిరుమల:** భక్తుల ఆహార భద్రతకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. ఈ మేరకు రాష్ట్ర స్థాయి ఫుడ్‌సేఫ్టీ ల్యాబ్ ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. అంతేకాదు, తిరుమలలోని హోటల్స్ పరిశుభ్రత, ఆహార నాణ్యతపై టీటీడీ ప్రత్యేక దృష్టి సారించింది. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టీటీడీ చర్యలు చేపట్టింది. ఈ ప్రయత్నాలు తిరుమల యాత్రను మరింత మధురంగా మార్చేందుకు ఉద్దేశించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. తిరుమలలో రాష్ట్ర స్థాయి ఫుడ్‌సేఫ్టీ ల్యాబ్ ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం ప్రకారం.. తిరుమలలో ఈ ల్యాబ్ ఏర్పాటు కానుంది. కేంద్రం ఏలూరు, ఒంగోలు, తిరుపతి, కర్నూలు తదితర చోట్ల ల్యాబ్‌ల ఏర్పాటు.. అభివృద్ధి కోసం రూ.88.41 కోట్లు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో తిరుమలలో కూడా రూ.19.84 కోట్లు ల్యాబ్ ఏర్పాటుకు ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు నోటిఫికేషన్‌ను జారీ చేశారు.

తిరుమలలో ఫుడ్ సేఫ్టీ ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో ప్రతిపాదనలు ఉన్నాయి. కానీ ఆ దిశగా అడుగులు పడలేదు.. అయితే గతేడాది తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో వివాదం రేగింది. లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి అంశం కలకలం రేపింది. ఈ క్రమంలో తిరుమలలో ఫుడ్ సేఫ్టీ ల్యాబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.. ఈ మేరకు కేంద్రానికి ఏపీ ప్రభుత్వం రిక్వెస్ట్ చేయగా.. నిధులు విడుదల అయ్యాయి.. ఈ మేరకు తిరుమలలో ల్యాబ్ ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. త్వరలోనే ల్యాబ్ ఏర్పాటుకానుంది.

**తిరుమలలో కీలక సమావేశం...**

మరోవైపు తిరుమలలోని హోటల్స్ నిర్వాహకులు, స్థానికులతో టీటీడీ కీలక సమావేశం నిర్వహించారు. ఆ వివరాలను టీటీడీ వెల్లడించింది. 'తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు వివిధ రాష్ట్రాలకు చెందిన సాంప్రదాయ వంటకాలను అందించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా హోటళ్లలో పరిశుభ్రత, నిర్వహణ చక్కగా ఉండేలా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి కోరారు. తిరుమలలోని ఆస్థానమండపంలో గురువారం హోటళ్ల నిర్వాహకులు, స్థానికులతో అదనపు ఈవో సమావేశం నిర్వహించారు. భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన ఆహార పదార్థాలను భక్తిశ్రద్ధలతో అందించాలన్నారు. తిరుమల యాత్ర భక్తులకు ఒక మధురానుభూతిని కల్పించాలన్నారు. హోటల్ నిర్వాహకులు చేసే చిన్న చిన్న పొరపాట్ల వల్ల భక్తులు చాలా అసంతృప్తితో వెళుతున్నారని చెప్పారు. హోటళ్ల యజమానులు చట్టబద్ధమైన నియమ నిబంధనలను పాటించాలని, ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రపరచుకోవాలన్నారు.

## దేవాదాయ శాఖ కీలక నిర్ణయం.. ఆ ఉద్యోగులు తొలగింపు..

**ఆంధ్రప్రదేశ్:** కాణిపాకం ఆలయంలో పనిచేస్తున్న ఎనిమిది మంది ఉద్యోగులను ఏపీ దేవాదాయ శాఖ విధుల నుంచి తొలగించింది. గతంలో కాణిపాకం ఆలయం వద్దనున్న టికెట్ కౌంటర్లు, విరాళాల సేకరణ కేంద్రాలను ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల సమయంలో విధులలో నిర్లక్ష్యం వహించిన, అధికంగా నగదు కలిగి ఉన్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, తాత్కాలిక బ్యాంక్ ఉద్యోగులు ఎనిమిది మందిని తాజాగా ఏపీ దేవాదాయ శాఖ అధికారులు విధుల నుంచి తొలగించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. కాణిపాకం వినాయకస్వామి ఆలయంలో ఎనిమిది మంది ఉద్యోగులను విధుల నుంచి తప్పించింది. కాణిపాకం ఆలయంలో అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, తాత్కాలిక బ్యాంకు ఉద్యోగులను ఎనిమిది మందిని విధుల నుంచి తప్పించింది. ఎనిమిది మంది ఉద్యోగులను విధుల నుంచి తొలగించాలని ఏపీ దేవాదాయశాఖ కార్యదర్శి వి.వినయ్‌చంద్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

అయితే 2021 సంవత్సరంలో ఏసీబీ అధికారులు కాణిపాకం ఆలయం వద్ద ఉన్న ముఖ్యమైన ప్రదేశాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. టికెట్లు, విరాళాల స్వీకరణ కేంద్రాలు, లడ్డూ పోటు వంటి ప్రాంతాల్లో 2021 ఫిబ్రవరి ఆరో తేదీన ఏసీబీ అధికారులు తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో కొంతమంది ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యంగా ఉండటంతో పాటుగా, అధికంగా నగదు ఉంచుకోవడాన్ని ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే ఈ ఎనిమిది మంది ఉద్యోగులను వెంటనే తొలగించాలని తాజాగా దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

మరోవైపు చిత్తూరు జిల్లాలో బాహుదా నది ఒడ్డున కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయం కొలువై ఉంది. కాణిపాకం ఆలయంలో గణేశుడు స్వయంభువుగా వెలిసి పూజలు అందుకుంటున్నాడు. కాణిపాకం ఆలయం చిత్తూరు నుంచి 11 కి.మీ., తిరుపతి నుంచి 68 కి.మీ. దూరంలో ఉంది. కాణిపాకం ఆలయాన్ని 11వ శతాబ్దంలో చోళ రాజులు నిర్మించగా.. విజయనగర సామ్రాజ్య చక్రవర్తులు ఆ తర్వాతి కాలంలో అభివృద్ధి చేసినట్లు చరిత్ర చెప్తోంది. కాణిపాకం ఆలయం సత్య ప్రమాణాలకు ప్రసిద్ధి. ఇక్కడ బ్రహ్మోత్సవాలు, వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతాయి. కాణిపాకం ఆలయం చేరుకోవటానికి చిత్తూరు, తిరుపతి నుంచి బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉన్నాయి.

**ఘనంగా తిరుపతి గంగమ్మ జాతర**

మరోవైపు తిరుపతిలో తాతయ్యగుంట గంగమ్మ జాతర ఘనంగా జరుగుతోంది. గంగమ్మ జాతరలో భాగంగా మూడోరోజైన గురువారం బండ వేషధారణలతో భక్తులు సందడి చేశారు. బండ వేషధారణ అంటే శరీరమంతా ఎర్రని కుంకుమ పూసుకుని.. నల్లటి, తెల్లటి చుక్కలు పెట్టుకుని.. చేతులతో వేపమండలతో బండబూతులు తిడుతూ ఉంటారు. ఈ వేషధారణతో తిరుపతి గంగమ్మ ఆలయానికి చేరుకుని.. ఆలయం వద్ద అమ్మవారి పాదాల ముందు ఉప్పు, మిరియాలు పోసి మొక్కులు తీర్చుకుంటారు. ఇక జాతరలో భాగంగా శుక్రవారం తోటి వేషాలతో అలరించారు. మరోవైపు భక్తుల రద్దీ నేపథ్యంలో గంగమ్మ ఆలయంలో అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# నన్ను కలిసే టైమ్ నీకు ఉండదన్నారు..





విలక్షణ నటనతో అన్ని భాషల్లోనూ అగ్రనటుడిగా ఎదిగారు ప్రకాష్‌రాజ్. పెద్ద సినిమాలైనా, చిన్నసినిమాలైనా కీలక పాత్ర ఉందంటే దర్శక నిర్మాతలు ముందుగా ఆయనవైపే చూస్తారు. అయితే అందివచ్చిన అవకాశాలను చేజేతులా పుచ్చుకుని అగ్రనటుడిగా ఎదిగారు. అయితే ప్రకాష్‌రాజ్ ఈ స్థాయికి వస్తారని ఎప్పుడో చెప్పారట ఓ సీనియర్ హీరో. ఆయన మరెవరో కాదు అందాల నటుడు శోభన్‌బాబు. అవును ఈ విషయాన్ని ప్రకాశ్‌రాజ్ గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.

తన నటనతోనే కాదు, అందంతోనూ ఆనాటి అమ్మాయిల హృదయాలను దోచిన నటుడు శోభన్‌బాబు. అందుకే ఆయన్ని అందరూ 'సోగ్గాడు' అని పిలిచేవారు. ఆ కాలంలో హీరోయిన్లు ఆయనతో ఒక్క సినిమాలో అయినా నటించాలని ఉవ్విళ్లూరేవారు. వందల చిత్రాలు చేసిన అనుభవం ఆయన సొంతం. ఎంతోమంది నటులు శోభన్‌బాబు సినిమాలతోనే పరిచయమయ్యారు. అలాంటి అగ్రనటుడు ఎదుటి వ్యక్తిలో ఎలాంటి ప్రతిభ ఉందో కనిపెట్టకుండా ఎలా ఉంటారు. ఈ నేపథ్యంలోనే ప్రకాష్‌రాజ్ పెద్ద నటుడు అవుతారని ఎప్పుడో 30 ఏళ్ల క్రితమే ఆయన ఊహించి ఇదే విషయాన్ని ప్రకాశ్‌రాజ్‌కే చెప్పారంట.

'1995లో వచ్చిన 'దొరబాబు' సినిమాలో నేను శోభన్‌బాబు గారితో కలిసి నటించాను. అప్పుడప్పుడే ఇండస్ట్రీలోకి వచ్చినవాణ్ణి కావడంతో కాస్త అత్యుత్సాహంతో ఉండేవాణ్ణి. యాక్షన్ సన్నివేశాల్లో నా ఆవేశం చూసి ప్రకాష్... నటనే కదా, ఎందుకంత తొందర, కాస్త నిదానం అని చెప్పేశారు. ఓ రోజు ఆయన నన్ను దగ్గరికి పిలిచి 'ప్రకాష్ నువ్వు రెండేళ్ల తర్వాత నన్ను మళ్లీ మీట్ అవ్వు అన్నారు. అందేటి గురువుగారు రెండేళ్ల తర్వాత కలవమని ప్రత్యేకంగా ఇప్పుడు చెబుతున్నారు. మీరు చెప్పినట్లే కచ్చితంగా కలుస్తా అని అన్నాను. ఆయనప్పుడు నువ్వు నన్ను కలవలేవు. ఎందుకంటే అప్పటికి నువ్వు చాలా బిజీ ఆర్టిస్టువి అయిపోతావ్ అని చెప్పారు. 'ఆయన చెప్పినట్టుగానే రెండేళ్ల తర్వాత నేను చాలా బిజీ అయిపోయాను. ఆయన ఎదురైనప్పుడు గురువుగారూ, మీరు చెప్పిందే నిజమైంది, మిమ్మల్ని కలవలేకపోయాను. అంత బిజీగా ఉన్నా' అని చెప్పా. నీ టాలెంట్ చూసే ఆ రోజు ఆ మాట చెప్పా. ఆయన ఆశీర్వాదం తోనే ఇక్కడికి వరకు వచ్చాను' అంటూ శోభన్ బాబుతో తనకున్న అనుబంధా న్ని గుర్తుచేసుకున్నారు ప్రకాశ్‌రాజ్.

# మైండ్ సెట్ మార్చుకోండి..



నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'అర్జున్ S/O వైజయంతి'. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సీనియర్ నటి విజయశాంతి కీలక పాత్రలో నటించింది. శు క్రవారం ఏప్రిల్ 18న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ అయింది. తల్లీ కొడుకుల సెంటిమెంట్ నేపథ్యంలో ఈ ఎమోషనల్ యాక్షన్ డ్రామా తెరకెక్కింది. దీనికి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. అదే సమయంలో ఓ వర్గం ప్రేక్షకుల నుంచి నెగెటివ్ టాక్ వచ్చింది. దీనిపై తాజాగా విజయశాంతి స్పందించారు. వాంటెడ్ గా నెగెటివ్ చేస్తున్నారుని, ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమా సక్సెస్ మీట్ ని హైదరాబాద్ లో నిర్వహించారు. దీనికి కళ్యాణ్ రామ్, విజయశాంతి, శ్రీకాంత్ తో సహా ఇతర నటీనటులు, దర్శక నిర్మాతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ.. "సినిమా గురించి రివ్యూలలో మంచి మాటలు రాసిన వారందరికీ ధన్యవాదాలు. రెండు రాష్ట్రాల ప్రజలకు ప్రాదాభివందనాలు. ఈ సినిమా ఇంత మంచి హిట్ అయిదంటే ఆ క్రెడిట్ అంటా ప్రజలకే ఇవ్వాలి. జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను. ఈ సినిమాలోని క్లైమాక్స్ ని ఇంకో హీరో అయితే కచ్చితంగా ఒప్పుకునేవాడు కాదు. ఫ్యాన్స్ ఒప్పుకుంటారా? ఇమేజ్ ఏమైపోతుంది? అని రకరకాల ఆలోచనలు చేస్తారు. కానీ కళ్యాణ్ రామ్ అంత రిస్క్ చేసుకొని ఆ సీక్వెన్స్ చేసాడు. ఆయనకు నిజంగా హ్యాట్సాఫ్ చెప్పాలి. మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణులకు థ్యాంక్స్" అని అన్నారు.

"దేవుడి దయ వల్ల ఈ సినిమా ప్రజలకి నచ్చింది. అందరూ ఫోన్ చేసి సినిమా చాలా బాగుందని చెబుతున్నారు. మన ఎంత కష్టపడినా, దానికి తగ్గ రిజల్ట్ వచ్చినప్పుడు చాలా ఆనందంగా ఉంటుంది. మహిళలు ఈ సినిమాని బాగా ఆదరిస్తున్నారు. ఒక తల్లి కోసం చేసిన సినిమా ఇది. రోజు రోజుకూ ఈ సినిమా గ్రాఫ్ పెరుగుతూ వెళ్తోంది. కొంతమంది డిస్టర్బ్ చేయడానికి రెడీగా ఉంటారు. అది వాళ్ళ సంస్కారం. దానికి మనం ఏం చేయలేం. దాన్ని శాడిజం అంటారో ఇంకేమంటారో నాకు తెలియదు. కొన్ని కోట్లు ఖర్చు చేసి సినిమాలు చేస్తున్న నిర్మాతలకు, కష్టపడి చేస్తున్న హీరోలకి, టెక్నిషియన్స్ కి అది చిన్న అసౌకర్యం కలిగించే విషయం అవుతుంది. ఎవరినైనా ఇలా బాధ పెట్టడం కరెక్ట్ కాదు"

"కొందరు వాంటెడ్ గా నెగెటివ్ చేస్తున్నారు. నేను చూస్తున్నాను. వింటున్నాను. ఇది మంచి పద్ధతి కాదు. ఏ హీరో సినిమా అయినా సరే ఇలా నెగెటివ్ గా మాట్లాడటం మంచిది కాదు. సినిమా ఆడాలని మేమంతా కోరుకుంటాం. బాగున్న సినిమాకి బాలేదని, బాలేని సినిమాకి బాగుందని రాస్తున్నారు. ఇది కరెక్ట్ కాదు. ఎవరెవరు ఈ తప్పులు చేసున్నారో వారంతా దయచేసి మైండ్ సెట్ మార్చుకోండి. ఇండస్ట్రీని బ్రతకనివ్వండి. చిన్న సినిమా అయినా, పెద్ద సినిమా అయినా.. ఎన్నో ఆశలతో ఇండస్ట్రీకి వస్తారు. వారిని ఆశీర్వదించండి. సినిమా నచ్చకపోతే వదిలేయండి"

"సినిమాని ఖూనీ చేయాలని కొంతమంది దృష్ట శక్తులు ప్రయత్నిస్తున్నాయి. వాళ్ళకి నేను వార్నింగ్ ఇస్తున్నా.. ఇలాంటివి ఆపండి. థియేటర్లో ప్రేక్షకులు అద్భుతంగా ఉందని పాజిటివ్ గా చెబుతున్నప్పుడు, మీకు నెగెటివ్ గా మాట్లాడి పైశాచిక ఆనందం పొందవద్దు. మనస్ఫూర్తిగా దీవించడం నేర్చుకోండి. మీ వెనకాల ఎవరైనా గెలుకుతూ, మైండ్ వాష్ చేస్తూ ఉంటే.. వారికి చెంచాగిరి చేసుకోండి. కానీ సినిమాని నాశనం చేయాలని ట్రై చేయకండి. ఇది మంచి పద్ధతి కాదు. అలాంటి వారిని జీవితంలో క్షమించకూడదు. అందుకే ఈ చీప్ పనులు మానుకొని, కంట్రోల్ లో ఉండండి. సినీ ఇండస్ట్రీని బ్రతికించండి" అని విజయశాంతి ఘాటుగా మాట్లాడారు.

# నెలసరి ఇబ్బందిపై జాన్వీ కామెంట్స్



బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ 'దేవర' సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం 'పెద్ది' చిత్రంలో రామ్ చరణ్ సరసన హీరోయిన్ గా నటించింది. ఏ విషయాన్నైనా నిర్భయంగా మాట్లాడే జాన్వీ.. ఓ ఇంటర్వ్యూలో తన ఫస్ట్ పీరియడ్ అనుభవం గురించి మాట్లాడింది. మహిళలు నెలసరి సమయంలో మానసికంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటారని, తాను కూడా విపరీతమైన పెయిన్ అనుభవిస్తానని తెలిపింది.

పీరియడ్స్ అనేవి స్త్రీలలో ప్రతి నెల జరిగే ఒక సహజ ప్రక్రియ. నెలసరి సమయంలో మహిళలు శారీరకంగా, మానసికంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటారు. అది నేచురల్ గా జరిగే విషయమే అయినప్పటికీ.. నెలసరి సమస్య గురించి ఓపెన్ గా మాట్లాడటానికి సంకోచిస్తుంటారు. సిగ్గుపడుతుంటారు. కానీ ఇటీవల కాలంలో పలువురు హీరోయిన్లు బహిరంగంగా తమ పీరియడ్స్ అనుభవాన్ని వెల్లడిస్తున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కూడా నెలసరి సమస్యపై ఓపెన్ గా మాట్లాడింది. తనకు కూడా పీరియడ్ మూడ్ స్వింగ్స్ ఉన్నాయని, ఆ పెయిన్ అనుభవించేవారికి మాత్రమే అది తెలుస్తుందని తెలిపింది. జాన్వీ కపూర్ ఓ ఇంటర్వ్యూలో తన ఫస్ట్ పీరియడ్ అనుభవాన్ని పంచుకుంది. తనకు పీరియడ్స్ టైంలో విపరీతమైన మూడ్ స్వింగ్స్ వస్తాయని, తన మాట తీరుని బట్టి తాను నెలసరిలో ఉన్నానని ఎదుటి వారికి అర్థమైపోతుందని చెప్పింది. తాను మాట్లాడే విధానాన్ని బట్టే నెలసరి సమయమా అని అడుగుతారని, ఆ ప్రశ్న అడిగే విధానమే ఒక్కోసారి బాధను కలిగిస్తుందని తెలిపింది. పీరియడ్ పెయిన్ ను అర్థం చేసుకున్నవాళ్లు మాత్రం రెస్ట్ తీసుకోమని సలహాలిస్తారని చెప్పింది.

నెలసరి బాధ అనుభవించేవారికి మాత్రమే తెలుస్తుందన్నారు జాన్వీ కపూర్. పీరియడ్స్ సమయంలో మహిళలు పడే బాధను వర్ణించలేమని, ఆ బాధను పురుషులు ఒక్క నిమిషం కూడా భరించలేరని చెప్పింది. ఒకవేళ మగవాళ్లకు పీరియడ్స్ వస్తే ఆ పెయిన్ కి ఎన్ని అణు యుద్ధాలు జరిగేవో అని జాన్వీ వ్యాఖ్యానించింది. ఎప్పుడైనా సినిమా షూటింగ్స్ తో బిజీగా ఉన్నప్పుడు పీరియడ్స్ వస్తే ఆ పెయిన్ పెద్దగా అనిపించడం లేదని.. కానీ అదే ఇంట్లో ఫ్రీగా ఉన్నప్పుడు, ఏదైనా యాడ్ షూటింగ్ లేదా ఈవెంట్ కి వెళ్ళినప్పుడు మాత్రం చాలా పెయిన్ గా అనిపిస్తుందని జాన్వీ తెలిపింది.

పీరియడ్ మూడ్ స్వింగ్స్ కారణంగా కండరాల నొప్పి వచ్చినట్లు అనిపించిందని, ఒకానొక దశలో ముక్కు నుంచి రక్తం కారేదని, ఒకసారి పార్టీలో ఉన్నప్పుడు విపరీతంగా రక్తం కారిందని జాన్వీ కపూర్ వెల్లడించింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది ఓల్డ్ వీడియో అయినప్పటికీ, ఇప్పుడు మళ్ళీ చక్కర్లు కొడుతోంది. నెలసరి గురించి ఓపెన్ గా, ఇంత ధైర్యంగా మాట్లాడిందని నెటిజన్లు జాన్వీని ప్రశంసిస్తున్నారు. దివంగత అతిలోక సుందరి కూతురు జాన్వీ కపూర్.. 'ధఢక్' సినిమాతో హీరోయిన్ గా బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. 'దేవర 1' చిత్రంతో టాలీవుడ్ లోప్ అడుగుపెట్టింది. జూనియర్ ఎన్టీఆర్ సరసన తంగం పాత్రలో అలరించింది. ఇప్పుడు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. అలానే 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' 'పరం సుందరి' వంటి రెండు హిందీ చిత్రాలు చేస్తోంది.

## అరడజను చిత్రాలు

# లైన్లో పెట్టిన కార్తి..

కోలీవుడ్ స్టార్ సూర్య తమ్ముడిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినా తమిళ, తెలుగు ఇండస్ట్రీల్లో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నాడు కార్తి. తొలిచిత్రం 'యుగానికి ఒక్కడు' తోనే తానేంటో నిరూపించుకుని తర్వాత ఆవారా, ఖాకీ, ఖైదీ, సర్దార్, ఊపిరి చిత్రాలతో ఓ రేంజ్‌కి వెళ్లాడు. ముఖ్యంగా ఖైదీ, సర్దార్ చిత్రాలు ఆయన కెరీర్లోనే ఓ మైలురాయిగా నిలిచిపోయాయి. ఇక తొలిసారి తెలుగులో యాక్ట్ చేసిన 'ఊపిరి'లో నాగార్జున కలిసి పోటాపోటీగా నటించాడు. ఈ మధ్యలో వచ్చిన కార్తీ 25వ చిత్రం 'జపాన్' మాత్రం డిజాస్టర్ కాగా... ఆ తర్వాత వచ్చిన 'సత్యం సుందరం' మూవీలో సెంటిమెంటుతో ప్రేక్షకుల్ని ఏడిపించేశాడు.



జయాపయాలతో సంబంధం లేకుండా వరుస సినిమాలను లైన్లో పెడుతున్నాడీ స్టార్ హీరో. ప్రస్తుతం అతడి చేతిలో నాలుగు ప్రాజెక్టులు ఉండగా.. మరో రెండు చర్చల దశలో ఉన్నాయి. ప్రస్తుతం అతడు నటించిన 'వా వాతియార్' మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోంది. ఈ మూవీ త్వరలోనే రిలీజ్ కానుంది. ఇక 'సర్దార్'కు సీక్వెల్‌గా 'సర్దార్ 2' రానుంది. దీని షూటింగ్ తుది దశకు చేరుకుంది. దీని తర్వాత తమిళ అనే డైరెక్టర్‌తో ఓ మూవీ చేయనున్నాడు. ఆ తర్వాత లోకేష్ కనగరాజ్ డైరెక్షన్లో 'ఖైదీ 2' పట్టాలెక్కనుంది. వీటితో పాటు సుందర్ సి దర్శకత్వంలో మరో ప్రాజెక్టుకి కార్తి పచ్చజెండా ఊపేశాడట.

కోలీవుడ్‌లో దర్శక నిర్మాతగానే కాకుండా నటుడుగానూ రాణిస్తున్నాడు సుందర్ సి. 'అరణ్మనై' ఫ్రాంచైజీలో దెయ్యాలు, ఆత్మల కథలతో సినిమాలు చేస్తూ వరుస హిట్లు అందుకుంటున్నాడు. ఎప్పుడో 12 ఏళ్ల క్రితం విశాల్‌తో తీసిన 'మదగజరాజా' మూవీ మొన్న సంక్రాంతికి విడుదలైన హిట్టు బొమ్మగా నిలిచింది. ఇక సీనియర్ కమెడియన్ వడివేలుతో తెరకెక్కించిన 'గ్యాంగర్స్' మూవీ విడుదలకు సిద్ధమవుతోంది. దీంతో పాటు నయనతారతో 'మూకుతి అమ్మన్ 2' తీస్తున్నాడు. ఈ చిత్రం గతంలో వచ్చిన 'మూకుతి అమ్మన్' చిత్రానికి సీక్వెల్. ఈ సినిమా తెలుగులో అమ్మోరు తల్లి పేరుతో రిలీజైంది. ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగానే కార్తికి కథ వినిపించాడ సుందర్. స్టోరీ లైన్ నచ్చడంతో కార్తీ వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశాడట. ఇక తెలుగులో నాని నటించిన 'హిట్ 3'లో కార్తీ గెస్ట్ రోల్‌లో కనిపించనున్నట్లు వార్తలొస్తున్నాయి. దీన్నిబట్టి 'హిట్ 4'లో ఆయనే హీరో అయిండొచ్చని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ వార్త నిజమో? కాదో తెలియాలంటే 'హిట్ 3' రిలీజ్ వరకు వేచిచూడాలి. ఒకవేళ 'హిట్' ఫ్రాంఛైజీలో కనుక కార్తికి మూవీ కన్ఫామ్ అయితే ఆయన చేతిలో ఉన్న ప్రాజెక్టుల సంఖ్య అరడజనుకు చేరుతుంది.

# అఖండ 2 ఓటీటీ రైట్స్‌కి భారీ డిమాండ్

నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతోన్న నాలుగో చిత్రం 'అఖండ 2'పై భారీ అంచనాలున్నాయి. బాలయ్య కెరీర్లోనే తొలి పాన్ ఇండియా మూవీ కావడంతో ఇటు ఫ్యాన్స్, ఇటు సినీ ఇండస్ట్రీ ఆసక్తిగా గమనిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీ ఓటీటీ రైట్స్ గట్టి పోటీ నెలకొని ఉంది. ఈ హక్కులను ఎలాగైనా దక్కించుకోవాలని నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ పోటీ పడుతున్నాయట. నిర్మాతలు ఎంత ధర చెప్పినా సరే వెనకడుగు వేయకూడదని పట్టుదలగా ఉన్నాయని తెలుస్తోంది. హ్యాట్రిక్ కాంబో నందమూరి బాలకృష్ణ బోయపాటి శ్రీను కలయికలో 'అఖండ 2' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. సింహ, లెజెండ్, అఖండ చిత్రాలతో ఈ జోడీ వరుస హిట్లు అందుకోవడంతో 'అఖండ 2'పై భారీ అంచనాలున్నాయి. మరోవైపు 'అఖండ' నుంచి ఓటమి ఎరుగని బాలయ్య ఇటీవలే 'ఢాకు మహరాజ్'తో మరో హిట్టు ఖాతాలో వేసుకున్నారు. ఓ హీరో, డైరెక్టర్ కలిసి హ్యాట్రిక్ హిట్లు కొట్టిన రికార్డు అసలు ఈ మధ్యకాలంలో లేదు. వీరి కలయికలో నాలుగో చిత్రంగా వస్తోన్న 'అఖండ 2' కోసం ప్రేక్షకులే కాదు ఓటీటీ సంస్థలు కూడా ఎదురుచూస్తున్నాయి. బాలయ్య కెరీర్లోనే తొలి పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతోన్న ఈ చిత్రం ఓటీటీ రైట్స్ దక్కించుకునేందుకు అమెజాన్ ప్రైమ్, నెట్‌ఫ్లిక్స్ పోటీపడుతున్నాయి. ఎన్ని రూ.కోట్లు ఇచ్చి అయినా సరే ఓటీటీ రైట్స్ తామే తీసుకోవాలని పట్టుదలగా ఉన్నాయి.



'అఖండ 2' ఓటీటీ రైట్స్‌కి ఇంత డిమాండ్ ఉండటం వెనక పెద్ద కథే ఉంది. ఇటీవల సంక్రాంతికి వచ్చిన బాలకృష్ణ సినిమా 'ఢాకు మహరాజ్' హిట్ టాక్ తెచ్చుకున్నా థియేటర్లలో ఆశించినంత మేర ఆడలేదనే చెప్పాలి. అయితే నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ మొదలుపెట్టగానే రికార్డు స్థాయిలో వ్యూస్ సంపాదించింది. మొదటి వారంలో 2.5 మిలియన్ వ్యూస్ రాగా.. రెండో వారంలో అంతకుమించి 2.8 మిలియన్ వ్యూస్ వచ్చాయి. నిజానికి బాలకృష్ణ సినిమాలకి ఓటీటీలో మిగతా హీరోల సినిమాల కంటే తక్కువ వ్యూస్ వస్తుంటాయి. బాలయ్య నటన, డైలాగ్ డెలివరీ కోసం ఆడియన్స్ ఎక్కువగా థియేటర్లోనే చూసేందుకు ప్రాధాన్యత ఇస్తారు. అందువల్ల ఓటీటీలోకి వచ్చాక పెద్దగా ఎవరూ పట్టించుకోరు.

అయితే 'ఢాకు మహరాజ్' విషయంలో ఈ స్ట్రాటజీ మారింది. ఈ మూవీ ఓటీటీలో దుమ్ములేపడంతో బాలయ్య క్రేజ్ మారిపోయింది. దీంతో 'అఖండ 2' విషయంలో ఓటీటీ రైట్స్ కోసం నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ పోటీ పడుతున్నాయి. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోన్న ఈ సినిమా దసరా పండగ సందర్భంగా సెప్టెంబర్ 25న విడుదల కానుంది.

# డ్రగ్స్ కేసులో దసరా విలన్ అరెస్ట్

డ్రగ్స్ కేసులో మలయాళ నటుడు షైన్ టామ్ చాకోని కేరళలోని కొచ్చి పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనపై మాదకద్రవ్యాల వినియోగం, కుట్ర నేరాల కింద ఎన్‌డీపీఎస్ యాక్ట్ లోని 27, 29 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రెండ్రోజుల క్రితం కొచ్చిలోని ఓ హోటల్లో డ్రగ్స్ వినియోగిస్తున్నారన్న సమాచారం రావడంతో నార్కోటిక్ పోలీసుల బృందం తనిఖీలు చేసింది. అయితే పోలీసులు అక్కడికి రావడానికి ముందే చాకో అక్కడి నుంచి పారిపోయినట్లు వార్తలొచ్చాయి. మూడో అంతస్తులో ఉన్న ఆయన కిటికీలో నుంచి రెండో అంతస్తులోకి దూకి అక్కడినుంచి మెట్ల మార్గం గూండా పారిపోయినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో విచారణకు హాజరు కావాలంటూ కొచ్చి పోలీసులు ఆయనకు నోటీసులు జారీచేశారు. దీంతో శనివారం ఉదయం 10 గంటలకు తన న్యాయవాదులతో కలిసి షైన్ టామ్ చాకో పోలీసుల ఎదుట హాజరయ్యారు. నాలుగు గంటల పాటు ఆయన్ని విచారించిన పోలీసులు అతడి వెంట్రుకలు, గోళ్ల శాంపిల్స్ తీసుకుని డ్రగ్స్ తీసుకున్నాడా? లేదా? అని తెలుసుకునేందుకు ల్యాబ్‌కి పంపించారు. అలాగే అతడి కాల్‌డేటా, ట్రాకింగ్ హిస్టరీని సేకరించి పరిశీలిస్తున్నారు. మరోవైపు తనకు డ్రగ్ డీలర్ నజీర్‌తో సంబంధాలు ఉన్నాయని చాకో విచారణలో అంగీకరించినట్లు వార్తలొస్తున్నా యి. తనకు అతడే డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని కూడా చెప్పాడట. నజీర్‌ను వెతుక్కంటూ పోలీసు లు హోటల్‌కి వచ్చినప్పుడు తాను దొరికిపోతా నన్న భయంతోనే అక్కడి నుంచిపారిపోయినట్లు చెప్పాడట. రైడ్ జరిగిన రోజు నజీర్‌తో రూ.20వేల డ్రగ్స్ లావాదేవీలు జరిపినట్లు పోలీసులు ఆధారాలు చూపించగా.

. డ్రగ్స్ తీసుకున్నది నిజమే అయినా ఆరోజు తాను వాడలేదని చెప్పినట్లు సమాచారం. అయితే డ్రగ్స్ తీసుకోనప్పుడు ఎందుకు హోటల్ నుంచి పారిపోయావని ప్రశ్నించగా.. తనపై గూండాలు దాడి చేస్తున్నారేమోనని భయపడి పారిపోయానని సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,